



# మన మహాతి న్యూస్

సత్యం... సమగ్రత... సమాజం కోసం...

నిజమైన వార్తలు | నిర్భీకు విశ్లేషణ | ప్రజల గొంతుక





ఎడిటర్ :డాక్టర్. ప్రకాష్ జాదవ్ | మంగళవారం అక్టోబర్ 27, 2026 | సంపుటి : 01 సంచిక : 254 | పేజీలు 8 వెల-5/- MANAMAHATINEWS.COM



# తుమ్మిడిహెట్టిపై సానుకూల స్పందన!

**ముంబై:**
తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ ఎత్తు పెంపునకు సహకరించాలన్న తెలంగాణ అభ్యర్థనపై మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సానుకూలంగా స్పందించారు. మహారాష్ట్రకు, తమ ప్రజలకు ఎలాంటి ప్రతికూల ప్రభావం లేకపోతే 148 మీటర్ల ఎత్తు ఒప్పందాన్ని పున: పరిశీలించేందుకు అభ్యంతరం లేదన్నారు. తెలంగాణ నీటి అవసరాలకు సహకరించేందుకు తమకు ఎలాంటి ప్రాబ్లమ్ లేదని చేశారు. జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తెలంగాణకు అత్యంత కీలకమైన తుమ్మిడిహెట్టి నీటిపారుదల ప్రాజెక్టుకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్?తో సోమవారం (అక్టోబర్ 26) సమావేశమయ్యారు. ముంబైలోని సహ్యాద్రి ప్రభుత్వ అతిథి గృహంలో జరిగిన ఈ భేటీలో తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ, మహారాష్ట్రల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

- ◆ తెలంగాణ అభ్యర్థనను మరోసారి పరిశీలిస్తాం: ఫడ్నవీస్.
- ◆ బ్యారేజీ ఎత్తు పెంపుపై రేవంత్ బృందంతో చర్చలు.
- ◆ నీటి లభ్యత, ముంపు ప్రభావంపై అధ్యయనం.
- ◆ ఇరు రాష్ట్రాల అధికారులతో కమిటీ ఏర్పాటు ప్రతిపాదన.
- ◆ సాంకేతిక, పర్యావరణ అంశాల పరిశీలన తర్వాతే తుది నిర్ణయం.

తెలంగాణ - మహారాష్ట్ర సరిహద్దుల్లో ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంపై ఈ సమావేశంలో కీలకమైన చర్చలు జరిగాయి. బ్యారేజీ ఎత్తు 152 మీటర్లకు పెంపు, నీటి లభ్యత, ముంపు ప్రభావం, ఇతర సాంకేతిక అంశాలపై సమగ్రంగా చర్చించారు.

ఈ సందర్భంగా మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ మాట్లాడుతూ.. తెలంగాణతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని గుర్తుచేశారు. సరిహద్దులోని ఆదిలాబాద్ ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. తన అమ్మమ్మ తెలుగు మాట్లాడతారని ఈ సందర్భంగా ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును పెంచాలన్న తెలంగాణ అభ్యర్థనను మరోసారి పరిశీలించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అయితే, తుది నిర్ణయానికి వచ్చే ముందు పలు అంశాలపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

2లో..



## 30 సెకన్లలో నిరసనలు ఆగుతాయి: రాహుల్

- నవంబరు 1న 'ఓటు చోరీ'పై ఇండియా కూటమి నిరసన.
- నిరసన వాయిదా వేయాలని వ్యాపారుల విజ్ఞప్తి.
- రూ.10 వేల కోట్ల వ్యాపారంపై ప్రభావం అంచనా.
- సీఈసీని తొలగించాలని మోదీని కోరండి: రాహుల్

2 లో



## రూ.100 కోట్ల అవినీతి కేసు.. డీఎంకే మాజీ మంత్రి అరెస్టు

డీఎంకే నేత, తమిళనాడు మాజీ మంత్రి అన్బిల్ మహేశ్ పొయ్యామొళి అరెస్టయ్యారు. ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి రూ.100 కోట్ల అవినీతి కేసులో ఆయన్ను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రైవేటు బడులకు గుర్తింపు, చట్టబద్ధమైన అనుమతుల జారీ విషయంలో అవకతవకలపై మద్రాస్ హైకోర్టు సోమవారం ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.

## రక్షణ రంగానికి భారీ ఊతం!



- ■ రూ.2.12 లక్షల కోట్ల రక్షణ కొనుగోళ్లకు ఆమోదం.
- ■ త్రివిధ దళాల సామర్థ్యాల పెంపునకు కీలక నిర్ణయం.
- ■ తేలికపాటి మల్టీరోల్ హెలికాప్టర్ల కొనుగోలుకు గ్రీన్‌సిగ్నల్.
- ■ దీర్ఘశ్రేణి ఆత్మాహుతి డ్రోన్లకు ఆమోదం.
- ■ గగనతల రక్షణ వ్యవస్థలు, రాడార్ల కొనుగోలు.
- ■ నౌకాదళానికి ఏఓడీఎస్ రక్షణ వ్యవస్థ.
- ■ 82 శాతం కొనుగోళ్లు దేశీయంగానే!

భారత త్రివిధ దళాల సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా రక్షణశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రూ.2.12 లక్షల కోట్ల వ్యయంతో సైనిక సామగ్రి కొనుగోలుకు పచ్చజెండా ఊపింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సమావేశమైన 'రక్షణ కొనుగోళ్ల మండలి' .. సంబంధిత ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. తేలికపాటి మల్టీరోల్ హెలికాప్టర్లు, దీర్ఘశ్రేణి ఆత్మాహుతి డ్రోన్లు, రాడార్ల వంటివి ఇందులో ఉన్నాయి. ఈ కొనుగోళ్లలో 82 శాతం దేశీయంగానే చేయనున్నారు.భారత సైన్యం కోసం తేలికపాటి మల్టీరోల్ హెలికాప్టర్లు, అతి స్వల్పశ్రేణి గగనతల రక్షణ వ్యవస్థ, దీర్ఘశ్రేణి ఆత్మాహుతి డ్రోన్ల వంటి ఆయుధ వ్యవస్థల కొనుగోలుకు డీఏసీ ఆమోదముద్ర వేసింది. నౌకాదళం కోసం 'యాక్టివ్ ఆఫ్‌బోర్డ్ డెకాయ్ సిస్టమ్', ఇతర వ్యవస్థల కొనుగోలుకు ఆమోదం లభించింది. శత్రువుల నౌకా విధ్వంసక క్షిపణుల నుంచి రక్షణ కల్పించడంలో ఏఓడీఎస్ సాయపడుతుందని రక్షణశాఖ తెలిపింది.






## 'సర్' నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే.. సుప్రీంకోర్టులో ఈసీ అఫిడవిట్

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టాలన్న తన నిర్ణయాన్ని ఎన్నికల సంఘం సుప్రీంకోర్టులో సమర్థించుకుంది. 'సర్' ప్రక్రియను చట్టప్రకారమే చేపట్టామని.. దీనికి సంబంధించి జారీ చేసిన మూడు ఉత్తర్వులను సీఈసీ, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు ఏకగ్రీవంగా ఆమోదించారని పేర్కొంది. ఓటర్ల నమోదుకు ఉపయోగించే 'ఫారం 6'లో మార్పులు చేశారని, ఇతర నిర్ణయాలను కూడా ఇద్దరు ఎన్నికల కమిషనర్ల ఆమోదం లేకుండానే తీసుకున్నారంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ఆదేశం మేరకు ఈసీ సోమవారం అఫిడవిట్ దాఖలు చేసింది.




## గోదావరి జలాలపై దుష్ప్రచారం ఎందుకు?

- కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోయేందుకు నీటిమట్టం సరిపోవడం లేదు.
- 93.5 మీటర్లు ఉంటేనే నీటి ఎత్తిపోత సాధ్యం.
- ప్రస్తుతం నీటిమట్టం 89 మీటర్లే: ఎంపీ చామల.
- కృష్ణా జలాల వాటాను 299 టీఎంసీలకు పరిమితం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆరోపణ.
- దేవాదుల, సీతారామ ప్రాజెక్టులతో గోదావరి జలాల వినియోగం.
- ఎల్‌నినోపై ఈ నెల 28న అఖిలపక్ష సమావేశం.



**హైదరాబాద్:** తెలంగాణకు గోదావరి జలాల వినియోగంపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది.

## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు కేంద్రం గ్రీన్ సిగ్నల్... కొత్త లైన్లు ఎక్కడెక్కడ అంటే..!

హైదరాబాద్ వాసులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది కేంద్రం. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం. రెండో ఫేజ్ లో భాగంగా 76 కిలోమీటర్ల మెట్రో లైన్ కు రూ.24 వేల 269 కోట్ల నిధులు విడుదల చేసింది కేంద్రం.ఈ ప్రాజెక్టులో మొత్తం 5 కారిడార్లు, 76 కిలోమీటర్ల పొడవున మెట్రో నెట్‌వర్క్ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.



2 లో




2 లో

## విశ్రాంత ఐపీఎస్ అధికారి భార్య హత్య కేసు.. నేపాలీ ముఠా అరెస్ట్

**హైదరాబాద్:**
జూబ్లీహిల్స్‌లో జరిగిన విశ్రాంత ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రే భార్య తనూజ హత్య కేసులో నేపాలీ ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణలో భాగంగా పోలీసులు నేపాల్ వెళ్లారు. అక్కడ ప్రధాన నిందితురాలు కల్పన సహా నలుగురిని అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. విచారణ తర్వాత వైద్య పరీక్షల నిమిత్తం వారిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మే7న విశ్రాంత ఐపీఎస్ అధికారి భార్యను నేపాలీ ముఠా హత్య చేసింది. హత్య అనంతరం ఇంట్లోని బంగారు నగలను తీసుకుని నిందితులు పరారయ్యారు.




### తెలంగాణ మద్యం ప్రియులకు చేదు వార్త..

## మారనున్న బీరు టేస్ట్.. కారణం ఏంటంటే..



ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేకపోవడంతో మంజీరా నీళ్లకు కొరత ఏర్పడటంతో ఈ ప్రభావం బీరు కంపెనీలపై పడింది. మంజీరా నీటి సరఫరాలో కోత విధించే పరిస్థితులు ఉండటంతో.. సంగారెడ్డి, పరిసర ప్రాంతాల్లోని బ్రూవరీలు భూగర్భ జల వనరుల కోసం అన్వేషిస్తున్నాయి. భూగర్భ జలమట్టాలు పడిపోవడంతో, ఫార్మాస్యూటికల్, ఇతర పరిశ్రమలు కూడా ప్రత్యామ్నాయాల కోసం చూస్తున్నాయి. సంగారెడ్డి పట్టణ పరిసరాల్లోని బీర్ కంపెనీలకు హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బి అధికారులు మంజీరా నీటి సరఫరాను దాదాపుగా నిలిపివేశారు.ఆ కంపెనీలు బీర్ల తయారీకి భూగర్భ జలాలపై ఆధారపడక తప్పని పరిస్థితి ఉంది. ఈ కారణంగా తెలంగాణలో ఇకపై విక్రయించే బీర్ల రుచి మారనుంది. మంజీరా నీరు బీరుకు రుచిని ఇస్తుంది.

మిగతాద్ది 2 లో

## చనిపోతేనే బిల్లులు ఇస్తారా?

- జడ్చర్ల అభివృద్ధికి రూ.30 వేల మందితో ఆమరణ నిరాహార దీక్ష.
- నేను చనిపోతేనే బిల్లులు ఇస్తారా? --- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.
- నాగర్‌కర్నూల్‌లో కాంట్రాక్టర్ మరణిస్తే రూ.5 కోట్ల బిల్లు ఇచ్చారని వ్యాఖ్య.
- మంత్రుల నియోజకవర్గాలకే బిల్లులా? అంటూ ప్రశ్న.
- జడ్చర్లకు కాలువలు, సాగునీరు సాధించడమే లక్ష్యం.
- రైతుల ప్రయోజనాల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని వెల్లడి.

# ‘ఎల్‌నినో ప్రమాదాన్ని కాంగ్రెస్ పట్టించుకోలేదు’

మొదటి పేజీ తరువాయి

గత ఆరు నుంచి తొమ్మిది నెలలుగా ఎల్‌నినో ముప్పు ఉందని తెలుస్తున్నప్పటికీ, ముందస్తు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.
గోదావరి, కృష్ణా జలాల నుంచి నీటిని ఎందుకు లిఫ్ట్ చేయలేదని, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, తాగు – సాగు నీటి లభ్యతపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎల్‌నినో వల్ల పంటలు వేసుకోవద్దని సీఎం చెప్పడం రైతుల్లో భయాందోళనలు సృష్టిస్తోందని విమర్శించారు.

‘ఎల్‌నినో ప్రమాదాన్ని కాంగ్రెస్ పట్టించుకోలేదు. నీళ్లు ఉన్నా తీసుకునే తెలివి ప్రభుత్వానికి లేదు. ఎక్కడా లేని క్రాప్ హాలీడే తెలంగాణలోనే ఎందుకు?, రాష్ట్రానికి కరువు తెచ్చిందే కాంగ్రెస్ ’ అని మండిపడ్డారు.

## చనిపోతేనే బిల్లులు ఇస్తారా? చావడానికైనా సిద్ధం: ఎమ్మెల్యే అనిరుధ్

మొదటి పేజీ తరువాయి

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. జడ్చర్ల అభివృద్ధి కోసం 30 వేల మందితో ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని అన్నారు. మంత్రుల నియోజకవర్గాలకే బిల్లులు ఇస్తే.. మిగతా ఎమ్మెల్యేల పరిస్థితి ఏంటని ఆయన నిలదీశారు. నిరుధ్ రెడ్డి సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. “నాగర్‌కర్నూల్‌లో కాంట్రాక్టర్ మరణిస్తే రూ.5 కోట్ల బిల్లు ఇచ్చారు.. జడ్చర్లలో నేను చనిపోతేనే బిల్లులు ఇస్తారా? అలాగైతే నేను నియోజకవర్గ అభివృద్ధి కోసం చావడానికి సిద్ధం. అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి చెందితేనే ప్రభుత్వం మనుగడ సాధిస్తుంది. పార్టీలకు అతీతంగా ఒక్కటై పోరాడుదాం. జడ్చర్లకు కాలువలు, సాగునీరు సాధించుకుందాం. జడ్చర్ల రైతుల ప్రయోజనాల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం” అని ఆయన వ్యాఖ్యానించారు.

# గోదావరి జలాలపై దుష్ప్రచారం ఎందుకు?

మొదటి పేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు అవసరమైన నీటిమట్టమే లేదని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. 93.5 మీటర్ల నీటిమట్టం ఉంటేనే నీటిని ఎత్తిపోయడం సాధ్యమవుతుందని.. ప్రస్తుతం 89 మీటర్ల ప్రవాహమే ఉందని వివరించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల దగ్గరా ఇదే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. మరోవైపు, కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను 299 టీఎంసీలకు పరిమితం చేసే ఒప్పందానికి నాడు బీఆర్ఎస్ ప్రభుత్వమే అంగీకరించిందని ఆరోపించారు.

పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రానికి నష్టం చేసిన బీఆర్ఎస్ నేతలు.. ఇప్పుడు గోదావరి జలాలపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దేవాదుల, సీతారామ ఎత్తిపోతల పథకాల ద్వారా నీటిని ఎత్తిపోస్తూ గోదావరి జలాలను వినియోగించుకుంటున్నామని స్పష్టం చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు వాస్తవాలను పక్కనపెట్టి రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. అదేవిధంగా ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని ఎంపీ తెలిపారు. ఈ నెల 28న భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో నిర్వహించనున్న అఖిలపక్ష సమావేశానికి అన్ని పార్టీలు హాజరై నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు.

# రూ.100 కోట్ల అవినీతి కేసు.. డీఎంకే మాజీ మంత్రి అరెస్టు

మొదటి పేజీ తరువాయి

ఆ తర్వాత కొద్దిసేపటికే పోలీసులు ఆయన్ను అరెస్టు చేశారు.
తిరువెంబూరు నియోజకవర్గం నుంచి వరుసగా రెండుసార్లు (2016, 2021) ఎమ్మెల్యేగా విజయం సాధించిన మహేశ్.. 2021–26 మధ్యకాలంలో తమిళనాడు పాఠశాల విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో శాశ్వత గుర్తింపు, ఇతర అనుమతుల కోసం ‘పార్టీ ఫండ్’ ముసుగులో 1,000 ప్రైవేట్ పాఠశాలల మేనేజ్‌మెంట్‌ల నుంచి డబ్బు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద కేసు నమోదు చేసింది.

## మోదీతో ఆ మాట చెప్పండి.. 30 సెకన్లలో నిరసనలు ఆగిపోతాయి: రాహుల్ గాంధీ

మొదటి పేజీ తరువాయి

‘ఓటు చోరీ’కి వ్యతిరేకంగా దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నవంబరు 1న ‘ఇండియా’ కూటమి ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసనను వాయిదా వేయాలని స్థానిక వ్యాపార వర్గాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. దీపావళి పండగ నేపథ్యంలో తమ వ్యాపారాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేస్తూ ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి లేఖ రాశాయి. ఈ వ్యవహారంపై ఆయన ‘ఎక్స్’ వేదికగా స్పందించారు.

“దిల్లీలోని ప్రతి వ్యాపారి మాటను వింటున్నాం. వారి సమస్యలను అర్థం చేసుకుంటున్నాం. అయితే.. మెట్రోలను ప్రభుత్వమే నిలిపివేసింది. రోడ్లనూ మూసివేసింది. దేశ రాజధానిని లాక్‌డౌన్‌లో ఉంచింది. ఓట్లనే చోరీ చేస్తే.. ఇక మీ దుకాణాలు, సేవింగ్స్, పిల్లల భవిష్యత్తు.. ఏదీ సురక్షితం కాదు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని ప్రధాని నరేంద్ర మోదీతో చెప్పండి. అప్పుడు 30 సెకన్లలోనే ఈ నిరసనలన్నీ ఆగిపోతాయి” అని వ్యాపారులను ఉద్దేశించి రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

దీపావళి పండగ సీజన్‌లో దిల్లీలో పెద్దఎత్తున వ్యాపార కార్యకలాపాలు జరుగుతాయని ‘ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ’ పేర్కొంది. అయితే, నవంబరు 1న చేపట్టే నిరసన కారణంగా రామ్‌లీలా మైదానం పరిసరాల్లో దాదాపు రూ.10 వేల కోట్ల వ్యాపారంపై ప్రభావం పడొచ్చని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో నవంబరు 10 తర్వాత నిరసనను నిర్వహించాలని కోరుతూ రాహుల్ గాంధీకి లేఖ రాసింది.

## ‘సర్’ నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే.. సుప్రీంకోర్టులో ఈసీ అఫిడవిట్

మొదటి పేజీ తరువాయి

సీఈసీ, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు ఈ అఫిడవిట్‌ను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు వెల్లడించింది. చట్టంలో గానీ, ఓటర్ల నమోదుకు ఉపయోగించే ‘ఫారం 6’లో గానీ ఎటువంటి సవరణలు చేయలేదని ఎన్నికల సంఘం తన అఫిడవిట్‌లో స్పష్టం చేసింది. వార్తా పత్రికల్లో వచ్చే కథనాలను చట్టపరంగా సాక్ష్యంగా పరిగణించరని.. అందువల్ల, సీఈసీని ఆయన విధులు నిర్వహించకుండా అడ్డుకోలేరని పేర్కొంది. ‘సర్’ ఉత్తర్వుల ద్వారా ‘ఫారం 6’ను సవరించారన్న వాదనను ఖండిస్తూ.. ఈ ప్రక్రియ కోసం ఉపయోగించిన డిక్లరేషన్ అనేది ఒక ప్రత్యేక పత్రమని, అది ‘ఫారం 6’లో భాగం కాదని తెలిపింది. ఈ నేపథ్యంలో సంబంధిత పిటిషన్లను కొట్టేయాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరింది.

# తుమ్మిడిహెట్టిపై సానుకూల స్పందన!

మొదటి పేజీ తరువాయి

సాంకేతిక, పర్యావరణ, పరిపాలనాపరమైన అంశాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. మ్యాప్‌లుచూడండి

స్నేహభావం, సోదరభావంతో మంచి పొరుగు రాష్ట్రాలుగా ముందుకు వెళ్లాలని అభిప్రాయపడ్డారు. గతంలో ఇతర రాష్ట్రాలతో మహారాష్ట్ర పలు అంతర్రాష్ట్ర సమస్యలను పరిష్కరించుకుందని గుర్తుచేశారు. పరస్పర చర్చలు, సహకారంతో ఆయా సమస్యలకు పరిష్కారం కనుగొన్నామని వివరించారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు విషయంలో కేంద్ర జల సంఘం తన పరిధిలో అవసరమైన అధ్యయనాలు చేపడుతుందని తెలిపారు. సాంకేతిక పరిశీలనలు కొనసాగిస్తుందన్నారు.

ఈలోపు రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శుల నేతృత్వంలో అధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని ఫడ్నవీస్ ప్రతిపాదించారు. బ్యారేజీ ఎత్తు, నీటి లభ్యతపై కమిటీ సమగ్రంగా అధ్యయనం చేయాలని సూచించారు. మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములు, ప్రభావిత ప్రాంతాలను పరిశీలించాలన్నారు. పరిహారం, ఇతర సాంకేతిక అంశాలను కూడా అధ్యయనం చేయాలని చెప్పారు.

ముంపు ప్రభావం, ప్రభావిత భూముల విస్తీర్ణంపై రెండు రాష్ట్రాల అంచనాలను పరిశీలించాలని సూచించారు. ఇరు రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అవసరమైతే ప్రత్యామ్నాయాలను కూడా అధ్యయనం చేయాలన్నారు. రెండు రాష్ట్రాల అధికారులు, సాంకేతిక నిపుణులు సంప్రదింపులు జరపాలని సూచించారు. తదుపరి సమావేశాల నిర్వహణ, కాలపరిమితులను నిర్ణయించాలన్నారు. ప్రాజెక్టుపై ముందుకు వెళ్లేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు.

దేశంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఇరువురు ముఖ్యమంత్రులు పునరుద్ఘాటించారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. గిరిజనులు, ఆదివాసీలు, అభివృద్ధి అవకాశాలు అందని వర్గాల సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు.

# రాజీనామా చేసి, వేరే పార్టీలో చేరడం రాజకీయ ప్రక్రియలో భాగమే: సుప్రీం కోర్టు



తమిళనాడులో ఎన్నికల అనంతరం అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు రాజీనామా చేసి, అధికార టీవీకే లో చేరిన కేసులో సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువరించింది. వేరే పార్టీకి వెళ్లాలనుకున్న వారు రాజీనామా చేసే వెళ్తారని.. అది రాజకీయ ప్రక్రియలో భాగమని స్పష్టం చేసింది. రాజీనామా, అనర్హత వేటు అనేవి వేర్వేరు రాజ్యాంగ ప్రక్రియలు అని.. వాటిపై పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నప్పటికీ రాజీనామాలను ఆమోదించే అధికారం స్పీకర్‌కు ఉంటుందని తెలిపింది. అనర్హత పిటిషన్ విచారణను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని స్పీకర్‌ను ఆదేశించింది. ఆరుగురు ఎమ్మెల్యేల రాజీనామాలు, పార్టీ మార్పుపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసింది.

పార్టీ మారిన ఆరుగురు అన్నాడీఎంకే ఎమ్మెల్యేలను ఐదేళ్లపాటు అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ పార్టీ నేతలు ఇటీవల మద్రాస్ హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో, ఎన్నికల సంఘం, తమిళనాడు ప్రధాన ఎన్నికల అధికారికి ఒక ఆదేశం జారీ చేయాలని కోరారు. దీని ప్రకారం, స్వచ్ఛందంగా రాజీనామా చేసిన ఎమ్మెల్యే, ఆ రాజీనామా వల్ల ఏర్పడే ఉప ఎన్నికలో తిరిగి పోటీ చేయాలనుకుంటే.. దాని నిర్వహణకు అయ్యే ప్రభుత్వ వ్యయంతో సమానమైన మొత్తాన్ని ముందుగా డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. అయితే ఆ పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. ఎమ్మెల్యేల రాజీనామాలను ఆమోదించిన తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ నిర్ణయాన్ని సమర్థించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ..పిటిషనర్ సుప్రీంను ఆశ్రయించారు.

# బంగారంపై నడవొచ్చు.. దుబాయ్‌లో త్వరలో గోల్డ్ ఫుట్‌పాత్..!



పసిడి వర్తకానికి కేంద్రంగా పేరొందిన దుబాయ్.. పర్యాటకులను ఆకట్టుకునేందుకు వినూత్న ప్రయత్నాలకు శ్రీకారం చుడుతోంది. ఇప్పటికే ఇక్కడ ప్రారంభించిన ‘దుబాయ్ గోల్డ్ డిస్ట్రిక్ట్ ’ను చూసేందుకు సందర్శకులు వస్తున్నారు. వారిని మరింతగా ఆకర్షించేందుకు ఈ ప్రాంతంలో బంగారంతో నడకమార్గాన్ని నిర్మిస్తోంది. ఈ ఏడాది చివరి నాటికి ఈ ‘గోల్డ్ వాక్‌వే ’ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇలాంటి ఫుట్‌పాత్ నిర్మించడం ప్రపంచంలోనే ఇదే తొలిసారి కావడం విశేషం.

2026 చివరి నాటికి ఈ పసిడి నడక మార్గాన్ని ప్రారంభించనున్నట్లు దుబాయ్ గోల్డ్ డిస్ట్రిక్ కమర్షియల్ సెక్టార్ సీనియర్ డైరెక్టర్ రషీద్ అల్ హర్మోదీ వెల్లడించారు. “పసిడి వర్తకంలో దుబాయ్‌ను గ్లోబల్ హబ్‌గా మార్చడం, ఈ నగరాన్ని ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రణాళికల్లో భాగంగా ‘గోల్డ్ వాక్‌వే’ ప్రాజెక్ట్‌ను చేపట్టాం. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారంతో నిర్మిస్తోన్న ఈ ఫుట్‌పాత్‌పై స్థానికులు, పర్యాటకులు నడుచుకుంటూ వెళ్తూ దుబాయ్ గోల్డ్ డిస్ట్రిక్ట్ అందాలను వీక్షించొచ్చు. దీంతో పాటు ఇక్కడ తయారయ్యే బంగారు ఆభరణాలతో ఓ భారీ ఎగ్జిబిషన్ కూడా నిర్వహించాలని ప్రణాళికలు రూపొందిస్తున్నాం” అని వెల్లడించారు.

ఈ ఏడాది ఆరంభంలో దుబాయ్ గోల్డ్ డిస్ట్రిక్ట్‌ను ప్రారంభించారు. ఓ ప్రముఖ ఆభరణాల తయారీ సంస్థ దుబాయ్ వేదికగా ప్రపంచంలోనే అత్యంత బరువైన, అతి పెద్ద బంగారు కమ్మలను ప్రదర్శించింది. మయూర సహస్ర పేరుతో రూపొందించిన ఈ అద్భుతమైన కళాఖండానికి రెండు గిన్నిస్ రికార్డులు లభించాయి. భారతీయ సంప్రదాయ హస్తకళా నైపుణ్యానికి ప్రతీకగా నిలిచిన ఈ 22 క్యారెట్ల బంగారు కమ్మల బరువు ఏకంగా 16.514 కిలోలు కాగా, పొడవు 1.215 మీటర్లు, వ్యాసం 0.682 మీటర్లుగా ఉంది. 55 మంది స్వర్ణకారులు 5,840 గంటల పాటు శ్రమించి వీటిని రూపొందించారు.

## వాటర్ హీటర్ తగిలి వివాహిత మృతి...

స్నానం చేసేందుకు నీటిని వేడి చేస్తుండగా ప్రమాదవశాత్తు వాటర్ హీటర్ తగిలి ఓ వివాహిత మృతి చెందింది. ఈ విషాద ఘటన నగరంలోని బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న భరత్‌నగర్‌లో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. రెండు నెలల పసిబాబును వదిలి ఆమె మృతి చెందడంతో కుటుంబంలో విషాదం నెలకొంది.
పోలీసుల వివరాల ప్రకారం.. భరత్‌నగర్‌లో అబ్దుల్ రవూఫ్ తన భార్య అయేషాబేగంతో కలిసి అద్దె ఇంట్లో నివసిస్తున్నాడు. రవూఫ్ ప్లంబర్‌గా పనిచేస్తున్నాడు. ఈ దంపతులకు రెండు నెలల క్రితమే బాబు జన్మించాడు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం అయేషాబేగం స్నానం చేసేందుకు నీటి బకెట్‌లో వాటర్ హీటర్‌ను పెట్టింది. అయితే, ప్రమాదవశాత్తు హీటర్ తగలడంతో విద్యుదాఘాతానికి గురై ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు కేంద్రం గ్రీన్ సిగ్నల్... కొత్త లైన్లు ఎక్కడెక్కడ అంటే..!

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.24,269 కోట్లు కాగా.. ఎయిర్‌పోర్ట్ కారిడార్‌తో పనులు ముందుగా మొదలు కానున్నాయి. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 పనులను 2029 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించింది ప్రభుత్వం. మ్యాప్‌లుచూడండి

**కొత్త లైన్లు ఇవే:**
కారిడార్ 1: నాగోల్ -- శంషాబాద్ విమానాశ్రయం ( 36.8 కిలోమీటర్లు )
ఎల్బీనగర్, చాంద్రాయణగుట్ట వైపు నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు మెట్రో కనెక్టివిటీ కల్పించే కీలక మార్గం ఇది. ఐటీ ఉద్యోగులు, విమాన ప్రయాణికులకు ఉపయోగపడే అవకాశం ఉంది.

**కారిడార్ 2: రాయదుర్గం -- కోకాపేట నియోపోలిస్ ( 11.6 కిలోమీటర్లు )**

ఈ కారిడార్ ద్వారా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట పరిసరాల్లో నివసించే వారు, ఐటీ ఉద్యోగులకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడే అవకాశం ఉంది.

**కారిడార్ 3: ఎంజీబీఎస్ -- చాంద్రాయణగుట్ట ( 7.5 కిలోమీటర్లు )**

ఓల్డ్ సిటీ ప్రాంతాలకు మెట్రో విస్తరణలో ఈ కారిడార్ కీలకం కానుంది.

**కారిడార్ 4: మియాపూర్ -- పటాన్‌చెరు ( 13.4 కిలోమీటర్లు )**

ఈ కారిడార్ ద్వారా పశ్చిమ హైదరాబాద్ శివారు ప్రాంతాలు, పారిశ్రామిక ప్రాంతాలకు ప్రయాణ సౌకర్యం పెరిగే అవకాశం ఉంది.

**కారిడార్ 5: ఎల్బీనగర్ -- హయత్‌నగర్ ( 7.1 కిలోమీటర్లు )**

ఈ కారిడార్ ద్వారా తూర్పు వైపు శివారు ప్రాంతాల నుంచి సిటీకి వచ్చే ప్రయాణికులకు మెట్రో సేవలు విస్తరిస్తాయి.

## తెలంగాణ మద్యం ప్రియులకు చేదు వార్త.. మారనున్న బీరు టేస్ట్.. కారణం ఏంటంటే..

మొదటి పేజీ తరువాయి

అందువల్ల.. తెలంగాణలోని ప్రధాన బ్రూవరీలు సంగారెడ్డి పట్టణంలో, పరిసర ప్రాంతాలలో తమ బీర్ల తయారీ యూనిట్లను ఏర్పాటు చేశాయి. బీర్ల తయారీకి ఏడాది పొడవునా సింగూర్ ప్రాజెక్ట్ నుంచి నీళ్లను వాడుకునేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. మ్యాప్‌లుచూడండి

ఇక బీరు కంపెనీలకే కాదు ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలతో పాటు, హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలకు తాగునీరందించే సింగూరు ప్రాజెక్ట్?లో నీటిమట్టం డెడ్ స్టోరేజీకి చేరువలో ఉండటంతో తాగు నీటి కష్టాలు తప్పేలా లేవు. సంగారెడ్డి జిల్లాలో మంజీరా నది మీద నిర్మించిన సింగూర్ ప్రాజెక్ట్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా ప్రస్తుతం 3.341 టీఎంసీల నీళ్లు మాత్రమే ఉన్నాయి.

గతేడాది మంజీరా నది పరీవాహక ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలు, ఎగువన కర్నాటక నుంచి వరద రావడంతో సింగూర్ ప్రాజెక్టులోకి 20 టీఎంసీలకుపైగా నీరు చేరింది. అయితే ప్రాజెక్టు డ్యామ్ లో భద్రతా లోపాలు, అప్‌స్ట్రీమ్ స్లోప్ రెవెట్‌మెంట్ దెబ్బతినడంతో రిపేర్లు చేపట్టాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచించింది. దీంతో సింగూర్ ప్రాజెక్టుకు రిపేర్లు చేపట్టాలని నిర్ణయించిన అధికారులు పనులకు ఆటంకం ఏర్పడకుండా నిల్వ ఉన్న నీటిని దిగువకు వదిలారు. దీంతో సింగూర్ లో నీటి నిల్వ కనిష్ట స్థాయికి చేరుకుంది.

## ‘ఇరాన్‌పై దాడి విషయంలో సైన్యంతో విభేదాలు’.. ఖండించిన నెతన్యాహు!



ఇజ్రాయెల్‌లో ఎన్నికల వేళ.. ఇరాన్‌పై మరోసారి దాడి చేసే విషయమై ప్రధాని నెతన్యాహు, సైన్యం మధ్య విభేదాలు తలెత్తాయంటూ స్థానిక మీడియాలో వచ్చిన కథనాలు చర్చనీయాంశమయ్యాయి. ఒకవేళ దాడికి పాల్పడితే ఇరాన్ తో యుద్ధం మళ్లీ మొదలవుతుందంటూ ఇజ్రాయెల్ మిలిటరీ చీఫ్ ఆందోళన వ్యక్తం చేశారని పేర్కొన్నాయి. అయితే, ఈ కథనాలను ఫేక్ న్యూస్‌గా నెతన్యాహు కార్యాలయం కొట్టిపారేసింది. రక్షణశాఖ మంత్రి కాట్జ్ సైతం వాటిని ఖండించారు. ఎన్నికలకు ముందు ఇరాన్‌పై దాడి చేసే ఉద్దేశం తమకు ఏమాత్రం లేదన్నారు. ఒకవేళ ఆ దేశం ముందుగా దాడి చేస్తే.. గట్టి జవాబు ఇస్తామని హెచ్చరించారు.
మరోవైపు, ఇజ్రాయెల్ ప్రతిపక్ష అభ్యర్థులు సంబంధిత కథనాలను ప్రస్తావిస్తూ.. నెతన్యాహును లక్ష్యంగా చేసుకున్నారు. తన రాజకీయ మనుగడ కోసం ప్రాంతీయ స్థిరత్వాన్ని ఆయన ప్రమాదంలో పడేస్తున్నారని ఆరోపించారు. దేశ భద్రత కంటే సొంత ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇచ్చే దుస్సాహసం చేయొద్దని నెతన్యాహు ప్రధాన ప్రత్యర్థి, సైన్యం మాజీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ గాడీ ఐసెన్‌కోట్ హెచ్చరించారు. ఈ వ్యవహారంపై దేశద్రోహం కోణంలో దర్యాప్తు జరపాలని ఇజ్రాయెల్ బెయ్టెను పార్టీ అధినేత అవిగ్డోర్ లీబర్‌మాన్ డిమాండ్ చేశారు. ఈమేరకు అటార్నీ జనరల్‌కు లేఖ రాశారు. ఇదిలా ఉండగా.. 120 స్థానాలు ఉన్న ఇజ్రాయెల్ పార్లమెంట్ (ఖఅవంంవ్)కు ఈనెల 27న ఎన్నికలు జరగనున్నాయి.

మన మహతి న్యూస్
మంగళవారం అక్టోబర్ 27, 2026
manamahatinews.com

# ‘మెటా’పై లూలాకు కోపమెందుకు?.. ఇప్పుడేం చేయనున్నారు?




**మహతి న్యూస్ ప్రతినిధి :-**

బ్రెజిల్: అధ్యక్ష ఎన్నికల్లో తిరిగి విజయం సాధించిన బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా.. సోషల్ మీడియా సంస్థలపై నియంత్రణ అవసరమని మరోసారి స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో మెటా సంస్థ తనకు అన్యాయం చేసిందని ఆరోపిస్తూ, డిజిటల్ వేదికల పనితీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ ప్రచారంలో సామాజిక మాధ్యమాల ప్రభావం, ఎన్నికల్లో వాటి పాత్రపై ఈ పరిణామం మరోసారి చర్చకు దారితీసింది.

అక్టోబర్ 25న ఆదివారం తిరిగి ఎన్నికైన అనంతరం లూలా మాట్లాడుతూ.. తమ ప్రభుత్వానికి లోబడి సోషల్ మీడియా సంస్థలు పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌ల మాతృసంస్థ అయిన మెటాతో ఎన్నికల సమయంలో ఆయన ప్రచార బృందానికి వివాదం తలెత్తింది. మెటా అల్గారిథమ్‌లు తన ప్రత్యర్థి ఫ్లావియో బొల్సొనారోకు అనుకూలంగా వ్యవహరించాయని, తనకు మద్దతుగా ఉన్న పోస్టుల వ్యాప్తిని పరిమితం చేశాయని లూలా ప్రచార బృందం ఆరోపించింది.

ఎన్నికల్లో జోక్యం చేసుకున్నట్లు వచ్చిన ఆరోపణలను మెటా ఖండించింది. ఏ అభ్యర్థికీ రాజకీయ సిద్ధాంతాల ఆధారంగా అనుకూలంగా వ్యవహరించబోమని స్పష్టం చేసింది. ప్రచార సమయంలో ఎదురైన సమస్యలు సాంకేతిక లోపాల వల్లే తలెత్తాయని వివరించింది. సెప్టెంబరులో లూలా ప్రచార ప్రకటనల ఖాతాను పొరపాటున గంటకు పైగా నిలిపివేసినట్లు అంగీకరించింది. ప్రభుత్వ సామాజిక సంక్షేమ పథకాన్ని అనుకరించే ప్రయత్నంపై అనుమానంతో నిర్వహించిన పరిశీలనలో ఈ పొరపాటు జరిగిందని, అనంతరం దాన్ని సరిచేశామని తెలిపింది.

ఎన్నికల్లో జోక్యం చేసుకున్నట్లు వచ్చిన ఆరోపణలను మెటా ఖండించింది. ఏ అభ్యర్థికీ రాజకీయ సిద్ధాంతాల ఆధారంగా అనుకూలంగా వ్యవహరించబోమని స్పష్టం చేసింది. ప్రచార సమయంలో ఎదురైన సమస్యలు సాంకేతిక లోపాల వల్లే తలెత్తాయని వివరించింది. సెప్టెంబరులో లూలా ప్రచార ప్రకటనల ఖాతాను పొరపాటున గంటకు పైగా నిలిపివేసినట్లు అంగీకరించింది. ప్రభుత్వ సామాజిక సంక్షేమ పథకాన్ని అనుకరించే ప్రయత్నంపై అనుమానంతో నిర్వహించిన పరిశీలనలో ఈ పొరపాటు జరిగిందని, అనంతరం దాన్ని సరిచేశామని తెలిపింది.

ఈ వివాదంపై బ్రెజిల్ సుపీరియర్ ఎలక్టోరల్ కోర్టు మెటాను వివరణ కోరింది. అభ్యర్థుల ప్రచార సమాచారాన్ని సమానంగా చూడలేదన్న ఆరోపణలపై ప్రశ్నలు లేవనెత్తింది. అనంతరం రెండు ప్రచార బృందాల పట్ల సమానంగా వ్యవహరించేలా చర్యలు తీసుకున్నామని మెటా వెల్లడించింది. ఎన్నికల్లో ఓటర్లను చేరుకోవడానికి రాజకీయ పార్టీలు సామాజిక మాధ్యమాలపై ఎక్కువగా ఆధారపడుతున్న నేపథ్యంలో, వాటి నియంత్రణపై చర్చ ప్రాధాన్యం సంతరించుకుంది. పోస్టుల వ్యాప్తి, ప్రకటనల ప్రదర్శన ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నికల అనంతరం కూడా ఈ అంశాన్ని కొనసాగిస్తానన్న లూలా వైఖరి.. బ్రెజిల్‌లో టెక్నాలజీ సంస్థలపై ఎలాంటి నియంత్రణలు అమలవుతాయన్న ఆసక్తిని పెంచుతోంది.

# ఖమ్మంలో బీసీ రాజ్యాధికార పాదయాత్రను విజయవంతం చేయాలి.

- తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా కమిటీ పిలుపు.

**ఖమ్మం టౌన్ అక్టోబర్ 26**



తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు... ఖమ్మం జిల్లాలో పార్టీ జిల్లా సోమవారం కమిటీ అత్యవసర సమావేశం నిర్వహించింది. వచ్చే నెలలో ఖమ్మం జిల్లాలో తీన్మార్ మల్లన్న చేపట్టనున్న బీసీ రాజ్యాధికార పాదయాత్రను విజయవంతం చేయడమే లక్ష్యంగా.. సమావేశంలో చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

ఈ సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ ఇంచార్జ్ గట్ల రాజన్న, సోషల్ మీడియా కన్వీనర్ ముక్కంటి సాయి చరణ్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు దామళ్ళ సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు పెరుమాళ్ళపల్లి నాగార్జున, జిల్లా కమిటీ సభ్యులు హాజరై పాదయాత్ర నిర్వహణ, ప్రజలను సమీకరించడం, పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం వంటి అంశాలపై చర్చించారు. పాదయాత్రకు సంబంధించి జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణపై నాయకులు దృష్టి సారించినట్లు తెలిపారు.

బీసీల రాజకీయ, సామాజిక హక్కులు మరియు రాజ్యాధికారంలో వారి భాగస్వామ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో పాదయాత్రను నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ అభిమానులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు సమష్టిగా కృషి చేయాలని సమావేశం ద్వారా పిలుపునిచ్చారు.

ఖమ్మం జిల్లాలో పాదయాత్రకు ప్రజల మద్దతు కూడగట్టడంతో పాటు, కార్యక్రమంలో పార్టీ శ్రేణులు చురుగ్గా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని నాయకులు సూచించినట్లు సమాచారం. పాదయాత్రకు సంబంధించిన తేదీలు, మార్గం, ఇతర కార్యక్రమాల వివరాలను పార్టీ నాయకత్వం ప్రకటించాల్సి ఉంది.

రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న ఆదేశాలకు అనుగుణంగా జిల్లా కమిటీ సమన్వయంతో ముందుకు సాగుతూ, బీసీ రాజ్యాధికార పాదయాత్రను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఖమ్మం జిల్లా యువజన విభాగం జనరల్ సెక్రెటరీ తిరుమలగిరి జితేందర్, ఖమ్మం టౌన్ అధ్యక్షులు, కొప్పుల రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలోజు వినయ్ కుమార్, జిల్లా యూత్ అధ్యక్షులు తెళ్ళపుట్ట జగపతి, పెద్దప్రోలు కోటేశ్వరరావు, చట్టూ గోపి, పెనుగొండ ఉప్పలయ్య, రాయల సుధీర్, అదురి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిపారవశ్యం.. హేమాద్రి క్షేత్రంలో వైభవంగా గిరి ప్రదక్షిణ

- పౌర్ణమి వేళ గోవింద నామస్మరణతో మారుమోగిన వెంకులోని గుట్ట
- కన్నులపండువగా శ్రీవారి పల్లకీ సేవ.. విశేష సంఖ్యలో పాల్గొన్న భక్తజనం
- మీడియా, భక్తులకు కృతజ్ఞతలు తెలిపిన ఆలయ ట్రస్ట్ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**
**కీసర, అక్టోబర్ 26:**





కీసర మండలం రాంపల్లి దాయర పరిధిలోని వెంకులోని గుట్టపై కొలువుదీరిన శ్రీ హేమాద్రి వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్యాత్మిక శోభతో విలసిల్లింది. ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం స్వామివారి ‘గిరి ప్రదక్షిణ మహోత్సవం’ అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా సాగింది.

శ్రీవారి పల్లకీ సేవలో భక్తులు తరించిపోయారు. స్వామివారి పల్లకిని భుజాన మోస్తూ, “గోవిందా... గోవిందా...” అనే నామస్మరణతో గిరి ప్రదక్షిణ చేయడంతో వెంకులోని గుట్ట పరిసరాలు ఆధ్యాత్మిక పారవశ్యంతో మారుమోగాయి. గిరి ప్రదక్షిణ అనంతరం కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అందరి సహకారంతోనే మహోత్సవం ఘనవిజయం:

ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ.. గిరి ప్రదక్షిణ మహోత్సవాన్ని అత్యంత విజయవంతం చేసిన భక్తజనానికి, అలాగే స్వామివారి సేవా కార్యక్రమాలను ప్రజలకు చేరవేసిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు దేవస్థాన యాజమాన్యం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులోనూ ఆలయ ఆధ్యాత్మిక అభివృద్ధికి దాతలు, శ్రేయోభిలాషులు, మీడియా ప్రతినిధులు ఇదే రీతిలో సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, ట్రస్ట్ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మక్తల్ లో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు.వాల్మీకి మహర్షి ఆశయాలు సమాజానికి స్ఫూర్తిదాయకం.మంత్రి వాకిటి శ్రీహరి



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.**

వాల్మీకి మహర్షి జీవితం, ఆయన బోధనలు సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.

మక్తల్ పట్టణంలో నిర్వహించిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ......

భారతీయ సంస్కృతి, సాహిత్య చరిత్రలో వాల్మీకి మహర్షికి విశిష్టమైన స్థానం ఉందన్నారు. రామాయణ మహాకావ్యాన్ని రచించి, ప్రపంచానికి ధర్మం, సత్యం, న్యాయం, మానవతా విలువలను చాటిచెప్పిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని కొనియాడారు. ఆయన రచించిన రామాయణం తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తూ, సమాజానికి నైతిక విలువలను బోధిస్తోందని పేర్కొన్నారు.

వాల్మీకి మహర్షి జీవితం పరివర్తనకు ప్రతీకగా నిలుస్తుందని, మనిషి తన ఆలోచనలు, ఆచరణ ద్వారా ఉన్నత స్థాయికి ఎదగవచ్చనే సందేశాన్ని ఆయన జీవితం అందిస్తుందని అన్నారు. వాల్మీకి మహర్షి బోధనలు నేటి సమాజానికి కూడా ఎంతో అవసరమని, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని మంత్రి పిలుపునిచ్చారు.

మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించడంతో పాటు వారి సేవలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి, సమానత్వానికి, సామాజిక ఐక్యతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి అభిప్రాయపడ్డారు .

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,

# చిల్లర ఇవ్వలేదని మహిళా కండక్టర్‌ను బస్సు నుంచి కిందకు నెట్టివేసిన ప్రయాణికురాలు



బస్సు వెనుక టైర్ కింద పడటంతో విరిగిన రెండు కాళ్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు వద్ద కొడుకుతో కలిసి భద్రాచలం వెళ్లే బస్సు ఎక్కిన అశ్వాపురం మండలం మిట్టగూడెంకు చెందిన మౌనిక అనే మహిళ

కొడుకుకు టికెట్ ఇవ్వమని రూ. 100 ఇవ్వగా, రూ. 10 టికెట్ జారీ చేసి, మిగతా చిల్లరను టికెట్ వెనుక రాసిన కండక్టర్ ప్రవళిక

తనకు చిల్లర ఇప్పుడే కావాలని కండక్టర్‌తో వాగ్వాదానికి దిగి, ఆమెను బస్సు నుంచి కిందకు నెట్టివేసిన మౌనిక

దీంతో బస్సు వెనుక టైర్ల కింద పడి ప్రవళిక రెండు కాళ్లు విరిగిన వైనం

ప్రయాణికులు, స్థానికులు ప్రవళికను ఆసుపత్రికి తరలించగా, మౌనికను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసిన పోలీసులు

# స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం ని స్మార్ట్ గా నిర్వహించిన శ్రీ చైతన్య పాఠశాల




స్థానిక ముస్తఫానగర్ శ్రీ చైతన్య పాఠశాల నందు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా హెల్త్ ఇండియా హ్యాపీ ఇండియా అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ వారు విచ్చేసి వివిధ విద్యార్థులకు ఐ చెక్ అప్ చేయడం జరిగింది. ఐ డాక్టర్ మాట్లాడుతూ దృష్టిలోపం వల్ల చదువులో వెనకబడతారని కావున ప్రాథమిక దశలోనే లోపాలను తెలుసుకొని సరిచేసి మంచి మార్గంలో పెట్టాలని డాక్టర్ గారు సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి గారు మాట్లాడుతూ విద్యార్థుల దృష్టిలోపాలను తెలుసుకోవడం మంచిదని దాని ద్వారా వారు చదువులో వెనక పడకుండా చూడవచ్చని ఈ అవకాశం శ్రీ చైతన్య పాఠశాల కల్పించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని గురించి తెలుసుకున్న పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య గారు, చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ గారు, డీ.జీ.ఎం. చేతన్ మాధుర్ గారు, విద్యార్థిని విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని, ఉపయోగించుకొన్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ జయబాబు గారు, ప్రైమరీ ఇంచార్జ్ వినీత గారు, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ తన్వీర్ గారు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సాయి దుర్గ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలి

**కాంగ్రెస్ నాయకుడు కౌకుట్ల జీవన్ రెడ్డికి కాలనీవాసుల వినతి**

**సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ**

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ సర్కిల్**
**నాగారం , అక్టోబర్ 26:**



నాగారం డివిజన్ పరిధిలోని సాయి దుర్గ కాలనీలో గతకొన్ని రోజులుగా తీవ్రంగా వేధిస్తున్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు సోమవారం నాగారం కాంగ్రెస్ నాయకుడు కౌకుట్ల జీవన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. మంచినీటి సరఫరా సరిగా లేకపోవడంతో నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. కాలనీవాసుల సమస్యలను శ్రద్ధగా విని అడిగి తెలుసుకున్న కౌకుట్ల జీవన్ రెడ్డి స్పందిస్తూ.. సమస్య తీవ్రతను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన శాశ్వత పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ ఎస్సీ సెల్ చైర్మన్ పంగా శ్రీహరి, జనరల్ సెక్రటరీ చల్లా మనోహర్, కాలనీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గీతం విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

**●మూడు ప్రత్యేక విభాగాల ద్వారా విద్యార్థులకు కెరీర్ మద్దతును బలోపేతం చేస్తుంది.**

**సంగారెడ్డి, అక్టోబర్ 26,మన మహతి న్యూస్ :** రోజురోజుకూ మారిపోతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్ది, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తర్ఫీదు ఇచ్చి,వారినైపుణ్యాభివృద్ధికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పెద్దపీట వేస్తోంది. గీతం వృత్తి సలహా కేంద్రం (జీసీజీసీ)లోని శిక్షణ, మార్గదర్శకత్వం, వృత్తి సలహాల (టీఎంసీజీ) విభాగం కింద తన విద్యార్థి సహాయక సేవలను మరింత బలోపేతం చేసింది. ఇప్పుడు ప్రత్యేక బృందాలు శిక్షణ, మెంటరింగ్, ప్రత్యామ్నాయ కెరీర్ మార్గదర్శకత్వాన్ని నిర్వహిస్తున్నాయి.గీతం మూడు ప్రాంగణాలలో ప్రత్యేక సంప్రదింపు వ్యక్తులను నియమించడం ద్వారా కేంద్ర శిక్షణ, మార్గదర్శకత్వం, వృత్తి సలహాల బృందాన్ని బలోపేతం చేస్తున్నామని, తద్వారా విద్యార్థులు వారి విద్యా, వృత్తి ప్రయాణంలోని ప్రతి దశలో స్థిరమైన, సుసంఘటిత మద్దతును పొందేలా చూస్తున్నట్టు టీఎంసీజీ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ వెల్లడించారు.

శిక్షణ, సామర్థ్య అభివృద్ధి (టీసీడీ) విభాగం, కంపెనీ-నిర్దిష్ట శిక్షణ, గ్లోబల్ సర్టిఫికేషన్లు, ఏఐ-ఆధారిత ప్రాక్టీస్ ప్లాట్‌ఫారాలు, జీసీజీసీ క్రెడిట్ కోర్సులు, నిపుణుల నేతృత్వంలోని నైపుణ్యాభివృద్ధి సెషన్లు, కోక్యూబ్స్, సీటీ3 అసెస్ మెంట్లు, హ్యాకథాన్ల ద్వారా విద్యార్థులను పరిశ్రమకు సిద్ధం చేయడంపై దృష్టి సారిస్తుందని డాక్టర్ రోజీనా తెలియజేశారు.కెరీర్ కౌన్సెలింగ్, మెంటరింగ్ (సీసీఎం) విభాగం, విద్యార్థులు సరైన నిర్ణయాలు తీసుకోవడంలో సహాయ పడటానికి అధ్యాపకులు, నిపుణుల మార్గదర్శకత్వం, కెరీర్ కౌన్సెలింగ్, బలాలు, ఆసక్తులను గుర్తించడం, వ్యక్తిగతీకరించిన కెరీర్ ప్రణాళికను అందిస్తుందన్నారు.ప్రత్యామ్నాయ కెరీర్ సేవలు (ఏసీఎస్) విభాగం, విద్యార్థులకు సంప్రదాయ ప్రాంగణ నియామకాలకు మించిన మార్గాల వైపు మార్గనిర్దేశం చేస్తుందని తెలిపారు. వీటిలో విదేశీ విద్య, క్యాట్, గేట్, ఐఐటీ జామ్, జీపాట్, సీఎస్ఐఆర్ నీట్ వంటి పోటీ పరీక్షలు, యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు, రక్షణ రంగ ఉద్యోగాలు వంటివి ఉన్నాయని డాక్టర్ రోజీనా పేర్కొన్నారు.

ప్రతి విభాగానికి కేంద్ర సమన్వయకర్తలను నియమించామని, అసిస్టెంట్ డైరెక్టర్లుగా ఆర్. సంపత్ కుమార్, ఎ.ఎస్. పద్మజ, అసిస్టెంట్ మేనేజర్ గా జి. విష్ణుప్రియలు శిక్షణ, సామర్థ్య అభివృద్ధి కార్యకలాపాలను సమన్వయం చేస్తారని తెలిపారు. డిప్యూటీ డైరెక్టర్ గా ప్రొఫెసర్ పి.సరిత, డిప్యూటీ మేనేజర్ గా రంజనా ఫెర్నాండో కెరీర్ కౌన్సెలింగ్, మెంటరింగ్ విభాగానికి నాయకత్వం వహిస్తారన్నారు. డిప్యూటీ డైరెక్టరుగా డాక్టర్ బి. రవికాంత్ ప్రత్యామ్నాయ కెరీర్ సేవలు విభాగానికి అధిపతిగా ఉంటారని తెలిపారు. విద్యార్థులు సరైన సహాయాన్ని సులభంగా పొందేందుకు, విశ్వవిద్యాలయ మూడు ప్రాంగణాలలో క్యాంపస్-స్థాయి సంప్రదింపు వ్యక్తులను కూడా నియమించామని, వీరు కేంద్ర బృందంతో కలిసి పనిచేస్తారని డాక్టర్ రోజీనా వివరించారు.ప్రతి విద్యార్థికి అందుబాటులో ఉండే, వ్యక్తిగతీకరించిన, సమగ్రమైన కెరీర్ మద్దతును అందించాలనే తమ నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుందని టీఎంసీజీ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ పేర్కొన్నారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ.లక్ష్యం

## గ్రహప్రవేశ వేడుకకు హాజరైన వాకిటీ లలితమ్మ

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**

మక్తల్ లో యజ్ఞంలా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

గృహప్రవేశ వేడుకకు హాజరైన వాకిటి లలిత

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేద కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపుతోందని మంత్రి వాకిటి శ్రీహరి గారి సతీమణి వాకిటి లలిత అన్నారు. మక్తల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు ఒక యజ్ఞంలా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. తాజాగా మక్తల్‌లో నిర్వహించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకకు ఆమె హాజరై, నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపి వారికి వాకిటి వారి కానుకను అందజేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.....



ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలన్నదే మంత్రి వాకిటి శ్రీహరి ఆకాంక్ష అని తెలిపారు. నియోజకవర్గంలో ఏ ఒక్క పేదవాడు కూడా పూరి గుడిసెల్లో నివసించకూడదని, ప్రతి నిరుపేద కుటుంబం ఆత్మగౌరవంతో సొంతింటిలో జీవించాలన్నదే ఆయన లక్ష్యమని పేర్కొన్నారు.

పేద కుటుంబానికి సొంతిల్లు కేవలం నాలుగు గోడలు మాత్రమే కాదని, అది భద్రతకు, ఆత్మగౌరవానికి, భవిష్యత్తుపై భరోసాకు ప్రతీక అని వాకిటి లలిత అన్నారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలు తమ కల నెరవేరడంతో ఆనందం వ్యక్తం చేయడం తనకు సంతోషంగా ఉందన్నారు.

మక్తల్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాల ద్వారా సాధ్యమైనంత మేలు చేకూర్చేందుకు మంత్రి వాకిటి శ్రీహరి కృషి చేస్తున్నారని వాకిటి లలిత తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం తమ ప్రాధాన్యమని వాకిటి లలిత పేర్కొన్నారు.

# పట్టభద్రుల చూపు బిఆర్ఎస్ వైపే! -

**●మాజీ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, మాజీ డైరెక్టర్ విజయకుమార్, 2వ డివిజన్ఎస్టీ సెల్ అధ్యక్షులు పల్లవి రాజు నాయక్**

**హనుమకొండ గుండ్ల సింగారం, అక్టోబర్ 26,** వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు 2వ డివిజన్ లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని మాజీ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, ఇంచార్జ్ లావుడియా పల్లవి రాజు నాయక్ ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమం ముమ్మరం చేశారు.

నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. అర్హులైన పట్టభద్రులను కలిసి ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాల లో జరగని అభివృద్ధి పనులను గత బి ఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందని, ప్రజా సంక్షేమం,



అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. నిరుద్యోగ యువత కలలను సాకారం చేసిందని గ్రూప్-1, 2, 3, 4, ఎస్ఐ, కానిస్టేబుల్, ఆరోగ్య శాఖ, ఇంజనీరింగ్ తదితర శాఖల్లో ఉద్యోగ నియామకాలపై బి ఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసింది అని పేర్కొన్నారు. మరియు తిరిగి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టే దిశగా కృషి చేస్తామని తెలియజేస్తూ

ప్రతి అర్హుడైన పట్టభద్రుడిని కలిసి బి ఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించి బిఆర్ఎస్ అభ్యర్థి



ఏనుగుల రాకేష్ రెడ్డి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, మాజీ ఇనుమాముల మార్కెట్ డైరెక్టర్ విజయ్ కుమార్, డివిజన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, ప్రశాంతి యాదవ్, మోహన్ నాయక్, అజ్మీర వెంకటేష్, బిక్షపతి, రమేష్, వెంకన్న, తిరుపతి, రాజేందర్, రామ్ చందర్ నాయక్, లాలూ నాయక్, పులి రాజు, మొదలైన నాయకులు పాల్గొని ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

## 31 గిన్నిస్ ప్రపంచ రికార్డులతో చరిత్ర సృష్టించిన గీతం పూర్వ విద్యార్థిని.

**సంగారెడ్డి, అక్టోబర్ 26,మన మహతి న్యూస్ :**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ టెక్నాలజీ పూర్వ విద్యార్థిని శివాలి శ్రీవాస్తవ (2016-2020 బ్యాచ్) అసాధారణ ఘనతను సాధించింది. ఆమె మొత్తం 31 గిన్నిస్ ప్రపంచ రికార్డులను సాధించి ఒక అద్భుతమైన మైలురాయిని చేరుకున్నట్టు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శివాలి, ఆమె తల్లిదండ్రులు కవితా శ్రీవాస్తవ, అనిల్ శ్రీవాస్తవలతో కలిసి మరో కొత్త గిన్నిస్ ప్రపంచ రికార్డు (చేతితో తయారు చేసిన మూడు వేల కాగితపు బొమ్మల అతిపెద్ద ప్రదర్శన కోసం)ను ఇటీవల అధికారికంగా అందుకున్నారు. దీంతో వారి కుటుంబం సాధించిన రికార్డుల సంఖ్య అపూర్వమైన 31కి చేరింది. ఈ ఘనతతో, భారతదేశంలో అత్యధిక గిన్నిస్ ప్రపంచ రికార్డులు కలిగిన వ్యక్తిగా శివాలి నిలిచారు.ఒరిగామి, పేపర్ ఆర్ట్ లో తన అసాధారణ ప్రతిభకు గుర్తింపు పొందిన శివాలి, సృజనాత్మకతను అంకితభావం, కచ్చితత్వం, పట్టుదలతో కూడిన ఒక అద్భుతమైన ప్రయాణంగా మలిచారు. ఆమె తన తల్లిదండ్రులతో కలిసి




ఎంతో శ్రద్ధగా లక్షలాది కాగితపు కళాఖండాలను చేతితో రూపొందించి, వాటి కళాత్మక నైపుణ్యానికి ప్రపంచవ్యాప్త గుర్తింపును సంపాదించారు.శ్రీవాస్తవ కుటుంబానికి ఈ



విజయాలు కేవలం రికార్డుల కన్నా ఎంతో ఎక్కువ. సహనం, కళాత్మక అభిరుచి, కఠోర శ్రమ, కుటుంబ సహకార బలానికి నిదర్శనంగా వారి ప్రయాణం నిలుస్తుంది.

ఈ చారిత్రాత్మక విజయం సాధించినందుకు గీతం నాయకత్వం, అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు శివాలికి, ఆమె కుటుంబానికి హృనదయపూర్వక అభినందనలు తెలియజేశారు. కళ, ఆవిష్కరణ, సృజనాత్మకతల స్ఫూర్తిదాయక సమ్మేళనం ద్వారా భారతదేశానికి అంతర్జాతీయ గుర్తింపును తీసుకొస్తున్న ఆమె విజయాల పట్ల వర్సిటీ వర్గాలు ఎంతో గర్వపడుతున్నాయి. ఆమె మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

## ప్రజావాణి అర్జీలపై తక్షణ చర్యలు తీసుకోవాలి

**దరఖాస్తుల పరిష్కార వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలి**

**అధికారులకు అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశం**





**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 26**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, సివిల్ సప్లైస్, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించి మొత్తం 133 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు.

వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన అర్జీదారుల వినతులకు అధికారులు ప్రాధాన్యతనివ్వాలని, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వేగంగా పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తుపై తీసుకున్న చర్యల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా, నిర్ణీత నిబంధనలకు అనుగుణంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మాలతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతిలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించుకున్న పసుపులేటి వినోద్

**మన మహతి న్యూస్ తిరుపతి 27**



ఆదివారం నాడు పసుపులేటి వినోద్ తిరుపతి పరిసర ప్రాంతాల్లోని పలు ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తిలో కొలువై ఉన్న శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని, తిరుపతి సమీపంలోని అప్పలాయగుంటలో వెలసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారిని, తిరుపతిలోని శ్రీ కపిలేశ్వర స్వామివారిని, అలాగే తాతయ్యగుంట గంగమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని దైవ ఆశీస్సులు పొందారు

ఈ సందర్భంగా ఆలయాల్లో స్వామివార్లను అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు సమాజంలో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రజలందరికీ మంచి జరగాలని సమాజంలో ఐక్యత శాంతి అభివృద్ధి వెల్లివిరియాలని వారు దైవాన్ని ప్రార్థించారు

దైవదర్శనంతో మనసుకు ప్రశాంతత ఆధ్యాత్మిక శక్తి లభిస్తాయని పేర్కొంటూ ఆ దేవదేవతల ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండాలని పసుపులేటి వినోద్ ఆకాంక్షించారు

## శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**శుభాకాంక్షలు తెలిపిన పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్**

పరిగి పట్టణం నుంచి శబరిమల అయ్యప్ప స్వామి దర్శనార్థం పాదయాత్రగా బయలుదేరిన అయ్యప్ప స్వాములను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆత్మీయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అయ్యప్ప స్వాములు చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా పూర్తికావాలని,స్వామివారి దివ్య దర్శనాన్ని ప్రశాంతంగా చేసుకుని ఎలాంటి ఆటంకాలు లేకుండా క్షేమంగా తిరిగి రావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు.

# ముషీరాబాద్‌లో ఆక్రమణలపై జీహెచ్ఎంసీ కొరడా!

**రామ్‌నగర్, అడిగ్మెంట్ ప్రాంతాల్లో రోడ్లు, ఫుట్‌పాత్‌ల కబ్జాల తొలగింపు**

**ఏసీపీ శ్రీనివాస్, సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్య ఆధ్వర్యంలో చర్యలు.. పోలీసుల సహకారంతో ఆక్రమణల తొలగింపు**

ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్న రోడ్డు ఆక్రమణలు, ఫుట్‌పాత్‌ల కబ్జాలపై జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు. ముషీరాబాద్ పరిధిలోని రామ్‌నగర్, అడిగ్మెంట్ ప్రాంతాల్లో రోడ్లు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన ప్రాంతాల్లో అధికారులు ప్రత్యేక చర్యలు నిర్వహించి ఆక్రమణలను తొలగించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ గారు, సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్య గారు పాల్గొని సిబ్బందితో కలిసి ఆక్రమణల తొలగింపు చర్యలను చేపట్టారు. పోలీసుల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజలకు రహదారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. రోడ్లు, ఫుట్‌పాత్‌లు ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసినవని, వాటిని ఆక్రమించడం వల్ల పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల కారణంగా పాదచారులు రోడ్డుపై నడవాల్సిన పరిస్థితి ఏర్పడటంతో ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాల ముప్పు పెరిగే అవకాశం ఉందని గుర్తు చేశారు.





**నిబంధనల ఉల్లంఘనలను సహించేది లేదు: ఏసీపీ శ్రీనివాస్**

ఈ సందర్భంగా అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, "ప్రజలకు ఇబ్బందులు కలిగించే రోడ్డు, ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపునకు ప్రాధాన్యత ఇస్తున్నాం. రహదారులు, ఫుట్‌పాత్‌లు ప్రజల వినియోగానికి అందుబాటులో ఉండాలి. నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమణలు చేపట్టకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలి. ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించే ఆక్రమణలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటాం. ఆక్రమణలు తొలగించిన ప్రాంతాల్లో మళ్లీ అవి పునరావృతం కాకుండా పర్యవేక్షణ అవసరం" అని తెలిపినట్లు పేర్కొనవచ్చు.

**పోలీసుల సహకారంతో ఆక్రమణల తొలగింపు**

ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో పోలీసుల సహకారం కీలకంగా నిలిచింది. జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది సమన్వయంతో రామ్‌నగర్, అడిగ్మెంట్ ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టారు. రహదారులపై ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడటంతో పాటు ఫుట్‌పాత్‌లను పాదచారులు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది.

**మళ్లీ ఆక్రమణలు జరగకుండా పర్యవేక్షణ అవసరం**

ఆక్రమణల తొలగింపుతోనే అధికారులు తమ బాధ్యత ముగిసిందని భావించకుండా, ఆయా ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు. తొలగించిన ప్రాంతాల్లో తిరిగి ఆక్రమణలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.
ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఆక్రమణలను తొలగించి రహదారులు, ఫుట్‌పాత్‌లను అందుబాటులోకి తీసుకురావడంలో జీహెచ్ఎంసీ అధికారులు చేపట్టిన ఈ చర్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇలాంటి చర్యలను నగరంలోని ఇతర ప్రాంతాల్లోనూ కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రతిభకు వైకల్యం లేదు ఎంఈఓ నిజాముద్దీన్



మన మహతి. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.

కృష్ణ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముడుమాల భవిత సెంటర్‌లో సోమవారం. మండల స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రన్నింగ్,స్పూన్ గేమ్,షాట్‌పుట్,మ్యూజికల్ చైర్,చెస్,తదితర పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు.అనంతరం మండల విద్యాధికారి నిజాముద్దీన్ చేతుల మీదుగా ప్రథమ బహుమతిగా గోల్డ్ మెడల్స్, ద్వితీయ బహుమతిగా సిల్వర్ మెడల్స్ అందజేశారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి పాల్గొన్న విద్యార్థులందరికీ బహుమతులు అందించి అభినందించారు. దివ్యాంగ విద్యార్థుల్లోని ప్రతిభను ప్రోత్సహించడం, వారికి కూడా సమాన అవకాశాలు అందించి ప్రతిభకు వైకల్యం లేదని నిరూపించడం అభినందనీయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్,వి.రామకృష్ణ, నిర్వాహకులు సౌమ్య, మీనాకుమారి,రవితో పాటు ఉపాధ్యాయులు కుర్మన్న,రవికుమార్, పద్మావతమ్మ,కలీముద్దీన్, రేణుక, సీఆర్పి అమీన్ రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి: ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు..

**జీవక స్టీల్ ఫ్యాక్టరీ వద్ద స్థానికుల ఆందోళన.. కాలుష్య నివారణ చర్యలు చేపడతామని యాజమాన్యం హామీ**

చేగుంట మండల కేంద్రం : పరిశ్రమల నిర్వహణలో ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సూచించారు. చేగుంట మండలంలోని జీవక స్టీల్ ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లో కాలుష్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు వ్యక్తం చేసిన ఆందోళనకు ఆయన స్పందించారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారులు, పరిశ్రమల యాజమాన్యాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.
జీవక స్టీల్ ఫ్యాక్టరీ వల్ల గాలి, నీరు, భూమి కాలుష్యానికి గురవుతున్నాయని ఆరోపిస్తూ అనంత సాగర్, ఉల్లి తిమ్మాయిపల్లి, కొండాపూర్, గొల్లపల్లి, చేగుంట, బోనాల, పులి మామిడి, పొలంపల్లి, చిన్న శివనూర్, కర్ణాల్ పల్లి, మక్కారాజ్ పేట, కరీంనగర్ తదితర గ్రామాల రైతులు, స్థానిక ప్రజలు ఫ్యాక్టరీ ఎదుట వంటావార్పు, రాస్తారోకో తదితర నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. గత రెండు రోజులుగా ఆందోళన కొనసాగుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే అక్కడికి చేరుకుని స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..**

తాము పరిశ్రమలకు వ్యతిరేకం కాదని, ప్రాంత అభివృద్ధికి దోహదపడే మరిన్ని పరిశ్రమల ఏర్పాటును స్వాగతిస్తామని తెలిపారు. అయితే పరిశ్రమల నిర్వహణ వల్ల ప్రజల ఆరోగ్యం, పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జీవక స్టీల్ ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లో గాలి, నీటి నాణ్యతపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, ఫ్యాక్టరీ నుంచి





తరలించే మట్టి కారణంగా కూడా పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నాయని వారు పేర్కొంటున్నారని తెలిపారు. దుమ్ము, ధూళి కారణంగా రహదారి ప్రయాణంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారని వివరించారు. నీటి నాణ్యతలో మార్పుల వల్ల వ్యవసాయంపై ప్రభావం పడుతోందని రైతులు చెబుతున్నారని పేర్కొన్నారు. ఈ అంశాలపై సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితులను నిర్ధారించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు..
ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులకు అవసరమైన భద్రతా సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. కార్మికులకు భద్రతా పాదరక్షలు, హెల్మెట్లు, రక్షణ దుస్తులు, తాగునీరు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలతో పాటు బీమా కల్పించాలని కోరారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పరిసర గ్రామాల్లో సీఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని యాజమాన్యానికి సూచించారు..
ఈ నేపథ్యంలో ఫ్యాక్టరీ యజమాని మోహన్ అగర్వాల్ ప్రజల సమక్షంలో ఎమ్మెల్యేతో చర్చించారు. కాలుష్య నివారణకు అవసరమైన చర్యలు చేపడతామని, స్థానిక కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, పరిసర గ్రామాల్లో సీఎస్ఆర్ నిధుల ద్వారా సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళనకారులు తాత్కాలికంగా నిరసన విరమించారు.
యాజమాన్యం ఇచ్చిన హామీలను నిర్ణీత గడువులోగా అమలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. హామీల అమలులో పురోగతి లేకపోతే తిరిగి ఆందోళన చేపడతామని స్థానికులు తెలిపారు. చేగుంట మండలంలోని అన్ని పరిశ్రమలు కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిశ్రమల నిర్వహణ కొనసాగాలని, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు, యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
తమ సమస్యలను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పరిష్కారంపై ఆశాభావం ఏర్పడిందని ఆందోళనలో పాల్గొన్న రైతులు, స్థానిక ప్రజలు తెలిపారు. తమ సమస్యలపై స్పందించి చర్చల్లో పాల్గొన్నందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఘటన నేపథ్యంలో చేగుంట మండలంలోని పరిశ్రమల పరిసర ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ చర్యలు, కాలుష్య నియంత్రణ ప్రమాణాల అమలుపై సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## గురునానక్ మందిర్ కమాన్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన జగ్గారెడ్డి

**గత గురునానక్ జయంతి సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పనులకు శ్రీకారం**

**మందిర్‌లో ప్రత్యేక ప్రార్థనలు.. సమస్యల పరిష్కారానికి హామీ**

సంగారెడ్డి, అక్టోబర్ 26,మన మహతి న్యూస్ :





సంగారెడ్డి పట్టణంలోని బ్రాహ్మణవాడలో ఉన్న గురునానక్ మందిర్‌కు రెండు కమాన్ల నిర్మాణం చేపట్టేందుకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. గత గురునానక్ జయంతి సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఈ పనులను ప్రారంభించారు. గురునానక్ మందిర్ ప్రవేశ మార్గంలో ఒకటి, మందిర్ సమీపంలోని భవాని మందిర్ రోడ్డులో మరొక కమాన్ నిర్మించనున్నారు. అంతకుముందు గురునానక్ మందిర్‌ను సందర్శించిన జగ్గారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర్ ప్రతినిధులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వాటిని త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు.మందిర్ ప్రాంగణంలోని రావిచెట్టు కింద ఉన్న నాగదేవత ఆలయాన్ని అభివృద్ధి చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్‌కు జగ్గారెడ్డి సూచించారు. ప్రస్తుతం ఉన్న విగ్రహాలను యథాస్థానంలోనే ఉంచి అభివృద్ధి పనులు చేపట్టాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సిక్కు ప్రముఖులు డాక్టర్ సర్దార్ సురేందర్ గోపి సింగ్, సర్దార్ తేజేందర్ సింగ్, సర్దార్ స్వరణ్ సింగ్, సర్దార్ సత్‌పాల్ సింగ్, డాక్టర్ సర్దార్ భరత్ సింగ్, సిక్కు గురువు గురుదేవ్ సింగ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, మహేష్ ముదిరాజ్, శ్రీహరి, సుదీప్, నరేన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పవిత్రమైన ఓటును వ్యాపార రాజకీయ నాయకుల కు అమ్ముకోకండి

**మీరు ఓటు కోసం ఓటు హక్కు కోసం శ్రమించలేదు!**
**ఓటు హక్కు కోసం శ్రమించి మనకు ఓటు ఇచ్చినది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్!**
**మీ ఓటుతో మీ నియోజకవర్గాలన్నీ మీ గ్రామాలని!**
**ఒక రాజుగా అభివృద్ధి పరచుకుంటారో ఓటు అమ్ముకొని!**
**బానిస ద్రోహులుగా మిగిలిపోతారో తెలుసుకోండి !**
**దళిత సామాజిక వేత మెహర్ బాబా వాసం!**
**డెమోక్రసీ ప్రతినిధి:మెహర్ బాబా**

తిరువూరు న్యూస్,అక్టోబర్.27

ఓటు అనేది ఒక హక్కు మాత్రమే కాదు అది ఒక తుపాకీ బుల్లెట్ కంటే శక్తివంతమైనది మంచి నాయకులు ఓటర్ల చేత ఎన్నుకోబడతారు కానీ
ఆ ఓటును అమ్ముకొని సొమ్మును చేసుకుంటున్న నేటి పౌరుల వల్ల నేటి ఓటర్ల వల్లే చెడ్డ నాయకులు అధికారంలోకి వస్తున్నారని మెహర్ బాబా ఆరోపించారు.



నా ఒక్క ఓటు మునిసిపాలిటీని మారుస్తుందా అని కాదు ప్రతి ఒక్కరూ అలా అనుకుంటే నగర పంచాయతీ ఎప్పటికీ మారదు.
నిజంగా నాయకుడు అనే వాడు ఓటర్లకు ఆశ చూపించడు నిరాశలో ఉన్న ప్రజలకు కాంతి రేఖల దారి చూపించే వాడే నిజమైన నాయకుడు కానీ ఈరోజు ఈ తిరువూరు మున్సిపాలిటీలో పోటీ చేసే నాయకులు ఓటర్లను దొంగ చాటుగా చీపులెక్కర్లకు రూపాయి నోట్లను ఆశ చూపించి తెరువనుక డ్రామాలు ఆడుతున్నారని అని
మెహర్ బాబా ఆరోపించారు.
నాయకత్వము అనేది ఒక పదవి కాదు అది ఒక బాధ్యతా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యమని సేవ చేసే నాయకులకే




మున్సిపాలిటీ ప్రజలు ఓట్లు వేయాలని మెహర్ బాబా కోరారు.
ఈరోజు తిరువూరు నగర పంచాయతీలో మొన్నటి వరకు కూటమి పొత్తులలో కుమ్ములాటలు పెట్టుకున్న పార్టీలు రేపు మునిసిపాలిటీలో అటువంటి నాయకులను నమ్మి ఓటర్లు గెలిపిస్తే రేపు వార్డులలో పనులు చేయాలంటే అభివృద్ధి చేయాలంటే కూడా
ఈ కుమ్ములాట్లు కోట్లాట్లే ఉంటాయని మెహర్ బాబా ఆరోపించారు తిరువూరులో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతిక్షణం ఒక జర్నలిస్ట్ గా ఒక సామాజిక వేతగా ప్రజలకు అందుబాటులో ఉంటూ మీలో ఒకడిగా ఉంటున్న దళిత సామాజికవేత్త మెహర్ బాబా మద్దతు తెలిపినటువంటి బహుజన సమాజ్ పార్టీ మునిసిపల్ చైర్మన్ అభ్యర్థి కొంగర భ్రమరాంబకి అమూల్యమైన ఓటు ఏనుగు గుర్తుపై వేసి అఖండ విజయంతో గెలిపించి మునిసిపాలిటీ కార్యాలయం పై బహుజన సమాజ్ పార్టీ జెండా ఎగరవేసే గెలుపు కృషి చేయాలని మెహర్ బాబా కోరారు.

## జిల్లా108 అంబులెన్స్‌లు ఆకస్మిక తనిఖీలు

**జీవీకే ఏమరి సంస్థ తనిఖీ అధికారి ఫయాజ్**

**గోల్డెన్ అవర్ లోపు 108 సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రులకు క్షతగాత్రులను చేరుస్తున్నారు - రవికుమార్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్**

మన మహతి న్యూస్ ప్రతినిధి.



నారాయణపేట జిల్లాలోని వివిధ మండలాల్లో ఉన్న 108 అంబులెన్స్‌లు మరియు జిల్లా మాతా శిశువు అంబులెన్స్‌ను వాహనాన్ని జీవీకే ఈఎంఆర్ఐ సంస్థ ఆడిట్ అధికారి ఫయాజ్, ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ – రవికుమార్ కలసి పలు అంబులెన్స్‌ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్‌లో గల అత్యవసర మందులు, పరికరాలు, ఆక్సిజన్, పలు రికార్డులను పరిశీలించారు. అలాగే అత్యవసర సమయాలలో 108 అంబులెన్స్ సిబ్బంది అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్న సంస్థ ఆడిట్ అధికారి ఫయాజ్ మాట్లాడుతూ 108 సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు 24ఐ7 గంటలు అందుబాటులో ఉండి, ప్రథమ చికిత్స వైద్యం అందించాలని సిబ్బందికి ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ఉదయ్ కుమార్, ఈఎంటి భీమ్ రెడ్డి, పైలెట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# యాదవ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

**•మేకల రాములు యాదవ్‌కు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి**

**•ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేసిన మేకల వెంకటేష్ యాదవ్**

తెలంగాణ రాష్ట్రంలో యాదవ సామాజిక వర్గానికి సముచిత రాజకీయ గుర్తింపు ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని ఆ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల వెంకటేష్ యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రజాసేవలో కీలక పాత్ర పోషిస్తున్న యాదవ సామాజిక వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం తగిన రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.తెలంగాణలో యాదవులు కురుమలు ఎర్రగొల్లలు తదితర గొల్ల సామాజిక వర్గాలకు చెందిన ప్రజలకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు. సామాజిక న్యాయానికి ప్రాధాన్యతనిస్తూ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రభుత్వం యాదవ సామాజిక వర్గ ఆకాంక్షలను గుర్తించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

### 20 ఏళ్లుగా యాదవ హక్కుల కోసం పోరాటం

తెలంగాణ జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ గత 20 సంవత్సరాలుగా యాదవ సామాజిక వర్గ హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తున్నారని మేకల వెంకటేష్ యాదవ్ తెలిపారు.యాదవుల సమస్యలను ప్రభుత్వాల





దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సామాజిక న్యాయం రాజకీయ ప్రాతినిధ్యం సామాజిక వర్గ అభ్యున్నతి కోసం రాములు యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారని వివరించారు.

వ్యక్తిగత ప్రయోజనాల కంటే ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యతనిస్తూ ప్రజాసేవను లక్ష్యంగా ముందుకు సాగుతున్న నాయకుడు మేకల రాములు యాదవ్ అని కొనియాడారు.యాదవ సామాజిక వర్గ సమస్యల పరిష్కారం హక్కుల పరిరక్షణ కోసం రెండు దశాబ్దాలుగా ఆయన చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించి తగిన రాజకీయ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

### యాదవులకు సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

రాష్ట్రంలో యాదవ సామాజిక వర్గానికి తగిన రాజకీయ అవకాశాలు కల్పించడం ద్వారా ఆ వర్గ ప్రజల ఆకాంక్షలకు గౌరవం ఇచ్చినట్లవుతుందని వెంకటేష్ యాదవ్ అభిప్రాయపడ్డారు. దీర్ఘకాలంగా సామాజిక వర్గ హక్కుల కోసం పోరాడుతున్న మేకల రాములు యాదవ్‌కు ఎమ్మెల్సీ అవకాశం కల్పించడం సముచిత నిర్ణయమని పేర్కొన్నారు.

ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకులకు రాజకీయ అవకాశాలు కల్పించడం ద్వారా ప్రజాస్వామ్యంలో అన్ని సామాజిక వర్గాలకు తగిన ప్రాతినిధ్యం లభిస్తుందని తెలిపారు. యాదవ సామాజిక వర్గ ఐక్యత హక్కుల సాధన అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న నాయకుల సేవలను గుర్తించడం ప్రభుత్వ బాధ్యతగా భావించాలని కోరారు.

### ముఖ్యమంత్రి సానుకూల నిర్ణయం తీసుకోవాలి

యాదవ సామాజిక వర్గ ఐక్యతను హక్కుల సాధన కోసం సాగుతున్న పోరాటాన్ని గుర్తించి మేకల రాములు యాదవ్‌కు ఎమ్మెల్సీ అవకాశం కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించాలని మేకల వెంకటేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.యాదవ సామాజిక వర్గానికి సముచిత రాజకీయ గౌరవం కల్పించడంతో పాటు ప్రజాసేవకు అంకితమైన నాయకుల సేవలను గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. మేకల రాములు యాదవ్‌కు ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తే యాదవ సామాజిక వర్గానికి రాజకీయంగా తగిన గుర్తింపు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# భూ రీ సర్వే పనుల నిర్వహణ కొరకు రోవర్ల కొనుగోలు,

**• మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

భూ రీ సర్వే పనుల నిర్వహణ కోసం అవసరమైన జిఎన్ఎస్ఎస్ రోవర్ పరికరాల కొనుగోలుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియలో అవసరమైన రోవర్ల కొనుగోలు కొరకు ఈ.ఓ.ఐ. ప్రక్రియ ద్వారా ఆసక్తిగల సంస్థల వివరాలు పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. భూ రీ సర్వే పనులకు అవసరమైన సాంకేతిక ప్రమాణాలు, పరికరాల పనితీరు తదితర అంశాలకు పరిగణలోకి తీసుకోవడం



జరుగుతుందని తెలిపారు. భూ రీ సర్వే పనులను మరింత ఖచ్చితత్వంతో, పారదర్శకంగా నిర్వహించేందుకు ఆధునిక సర్వే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంపై అధికారులు దృష్టి సారించాలని తెలిపారు.

అనంతరం పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ తో కలిసి అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో సి ఎం ఆర్ డెలివరీ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైస్ మిల్లులకు సంబంధించిన సిఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) బియ్యం పంపిణీలో మిగిలి ఉన్న డెలివరీలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి రావాల్సిన బకాయి మొత్తాల రికవరీ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్ బకాయిలను వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. సిఎంఆర్ లక్ష్యాల సాధనలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# భూములిచ్చిన నిరుపేద రైతులకు అన్యాయమేనా....?

**- యంగ్ ఇండియా స్కూల్ కోసం భూములు ఇచ్చిన రైతుల ఆవేదన తీర్చేదెవరు...?**

**- ప్రభుత్వం,అధికారులు స్పందించాలి అంటున్న భూ బాధితులు....?**

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో తోగ్గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గోపాలరావుపేటలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం భూములు కోల్పోయిన నిరుపేద కుటుంబాలు తమకు ఇచ్చిన హామీలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. సుమారు 30 కుటుంబాలకు చెందిన 20 ఎకరాల భూమిని పాఠశాల నిర్మాణం కోసం తీసుకున్నారని, అయినప్పటికీ తమకు ప్రత్యామ్నాయ ఉపాధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా తగిన భరోసా లభించలేదని బాధితులు వాపోతున్నట్లు సమాచారం. గ్రామసభలకు పిలిచి అన్ని




విధాలా ఆదుకుంటామని, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు బాధితులు చెబుతున్నారు. అయితే తమకు పూర్తి వివరాలు తెలియకుండానే అంగీకార పత్రాలపై సంతకాలు తీసుకున్నారని ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలపై అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.

**- భూములు కోల్పోయి... జీవనోపాధికి దూరం...?**

వ్యవసాయ భూములే జీవనాధారంగా ఉన్న కుటుంబాలు భూములు కోల్పోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొంటున్నాయి. భూముల సేకరణకు సంబంధించిన పరిహారం, పునరావాసం, ప్రత్యామ్నాయ ఉపాధి హామీల అమలుపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నాయి.

విద్యాసంస్థ నిర్మాణం ఎంత ముఖ్యమో, దాని కోసం భూములు కోల్పోయిన పేద కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించడం కూడా అంతే ముఖ్యమని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. సంబంధిత మండల, జిల్లా అధికారులు ఈ వ్యవహారంపై విచారణ జరిపి, రికార్డులను పరిశీలించి, అర్హులైన బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
















## నిధుల ఆరోపణలపై సమగ్ర విచారణ

## జరపాలి: సర్పంచ్ కలం కల్పన.



రామానుజవరం గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగం జరిగిందంటూ చేస్తున్న ఆరోపణలపై, శ్రీ సమ్మక్క సారలమ్మ గిరిజన ఇసుక సొసైటీపై వస్తున్న ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరపాలని సర్పంచ్ కలం కల్పన, సొసైటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.పంచాయతీ నిధుల వినియోగం నిబంధనల ప్రకారమే జరుగుతోందని, సమావేశాల్లో తీర్మానాలు చేసిన అనంతరం బిల్లుల ప్రక్రియ కొనసాగుతుందని సర్పంచ్ కల్పన తెలిపారు. నిధుల వినియోగంపై అనుమానాలుంటే ఆధారాలతో అధికారులకు ఫిర్యాదు చేయాలని, వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం సరికాదన్నారు.అలాగే, గిరిజనులకు ఉపాధి కల్పిస్తున్న శ్రీ సమ్మక్క సారలమ్మ గిరిజన ఇసుక సొసైటీ సభ్యుల పేర్లతో, వారి ప్రమేయం లేకుండా ఫిర్యాదులు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపి నిజానిజాలు తేల్చాలని, ఆరోపణలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు పేర్కొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా డ్వాక్రా మహిళలు.

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని గోపాలరావుపేట గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు చాటి చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, తోగ్గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గోపాలరావుపేట



గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నిరుపేద కుటుంబాలను గుర్తించిన మహిళా సంఘాల సభ్యులు వారికి చేయూతనివ్వాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సంఘాల సభ్యులు తమ సొంత విరాళాలను సమకూర్చుకుని నిత్యావసర సరుకుల కిట్లను సిద్ధం చేసి పేద కుటుంబాలకు అందజేశారు. కందిపప్పు, వంట నూనె, ఉప్పు, కారం, చక్కెర తదితర నిత్యావసర వస్తువులను పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకున్నారు.ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు మాట్లాడుతూ, పేద కుటుంబాలకు చిన్నపాటి సహాయం అందించినా వారి కష్టాల్లో కొంత ఉపశమనం కలిగించినట్లవుతుందని తెలిపారు. మహిళలు పొదుపు, ఆర్థిక స్వావలంబనకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోపాలరావుపేట గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం విక్రయించండి : ఏవో వెంకటేశ్వర్లు.

**- క్వింటాకు రూ.500 బోనస్.. రైతులు సద్వినియోగం చేసుకోవాలి.**

వానాకాలం 2026లో వరి సాగు చేసిన రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు



తక్కువ ధరలకు విక్రయించి నష్టపోవద్దని పినపాక మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు సూచించారు. రైతులు ధాన్యం పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాతే కోతలు చేపట్టి, ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని సిద్ధం చేసుకోవాలని కోరారు.ధాన్యంలో తేమశాతం 17 శాతానికి మించకుండా బాగా ఆరబెట్టి, ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం గుర్తించిన ఏడు సన్న ధాన్యం రకాలకు క్వింటాకు రూ.2,461 మద్దతు ధరతో పాటు అదనంగా రూ.500 బోనస్ అందించనున్నట్లు తెలిపారు. అలాగే దొడ్డు ధాన్యానికి క్వింటాకు రూ.2,441 మద్దతు ధర లభిస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర, బోనస్ ప్రయోజనాలను రైతులు పూర్తిస్థాయిలో పొందాలని సూచించారు. ఎవరైనా వ్యాపారులు లేదా దళారులు తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తే వెంటనే పినపాక తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారి లేదా జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని కోరారు.రైతులు దళారుల చేతిలో నష్టపోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని తమ పంటకు గిట్టుబాటు ధర పొందాలని మండల వ్యవసాయ అధికారి రైతులను కోరారు.

# కడ్తాల్ మండలంలో బెల్టు షాపుల జోరు!

- 17 ఏళ్ల బాలలకు మద్యం విక్రయిస్తున్నారనే ఆరోపణలు..
- ఎక్సైజ్ అధికారుల తనిఖీలు ఎక్కడ?
- తెల్లవారుజామున 5 గంటల నుంచే విక్రయాలా?

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల పరిధిలో బెల్టు షాపుల నిర్వహణ, మద్యం విక్రయాల సమయాలు, మైనర్లకు మద్యం అందుబాటులో ఉండటంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో సంబంధిత ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



### గ్రామాల్లో యథేచ్ఛగా బెల్టు షాపులు?

మండలంలోని రావిచెడ్, మక్తమాధారం, సరికొండ, ముద్విన్, చల్లంపల్లి తదితర గ్రామాల్లో బెల్టు షాపుల ద్వారా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని స్థానికుల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. అనధికారికంగా మద్యం విక్రయాలు నిర్వహిస్తున్నారనే ఫిర్యాదులు నిజమైతే, వాటిపై సంబంధిత శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

### తెల్లవారుజామున 5 గంటల నుంచే అమ్మకాలా?

కొన్ని ప్రాంతాల్లో తెల్లవారుజామున 5 గంటల నుంచే మద్యం విక్రయాలు ప్రారంభమవుతున్నాయన్న ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి. నిర్ణీత నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుగుతున్నాయా? లైసెన్సులు లేని ప్రదేశాల్లో మద్యం విక్రయిస్తున్నారా? అనే అంశాలపై ఎక్సైజ్ శాఖ క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

### 17 ఏళ్ల బాలలకు మద్యం ఎలా అందుతోంది?

మండలంలోని కొన్ని గ్రామాల్లో 17 ఏళ్ల వయసున్న బాలలకు సైతం మద్యం అందుతోందన్న ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. మైనర్లకు మద్యం విక్రయించడం లేదా అందించడం చట్టపరమైన చర్యలకు దారితీసే అంశం. ఈ ఆరోపణలపై అధికారులు విచారణ జరిపి, వాస్తవాలను నిర్ధారించాల్సిన అవసరం ఉంది. మైనర్లకు మద్యం అందకుండా నిరోధించేందుకు విక్రయ కేంద్రాల వద్ద వయస్సు ధ్రువీకరణ, పర్యవేక్షణ వంటి చర్యలు సమర్థంగా అమలవుతున్నాయా అనే దానిపై స్పష్టత ఇవ్వాలి.

### ఎక్సైజ్ తనిఖీలు ఎక్కడ?

గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వెలువడుతున్నప్పటికీ, ఎక్సైజ్ శాఖ తనిఖీలు, తనిఖీల వివరాలు, నమోదైన కేసులు, తీసుకున్న చర్యలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందాల్సి ఉంది. సంబంధిత అధికారులు ఆయా గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అక్రమ విక్రయాలు గుర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# వర్షాభావంతో ఎండిపోతున్న పంటలు

- హనుమకొండ జిల్లాను కరువు ప్రభావిత జిల్లాగా ప్రకటించాలి
- పంట నష్టపరిహారం అందించాలి -- రుణాలు మాఫీ చేయాలి: తెలంగాణ రైతు రక్షణ సమితి

హనుమకొండ జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్‌రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని, సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చుల కోసం అప్పులు చేసి పంటలు సాగు చేశారని, పంట చేతికొచ్చే సమయంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడటంతో పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని పేర్కొన్నారు. ఒకవైపు సాగు ఖర్చులు పెరుగుతుండగా, మరోవైపు దిగుబడులు తగ్గిపోవడంతో రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి వ్యవసాయ శాఖ అధికారులతో క్షేత్రస్థాయిలో పంటల నష్టాన్ని అంచనా వేయించాలని వారు కోరారు. జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, హనుమకొండ జిల్లాను కరువు ప్రభావిత జిల్లాగా ప్రకటించేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపించాలని విజ్ఞప్తి చేశారు.



### తెలంగాణ రైతు రక్షణ సమితి ప్రధాన డిమాండ్లు:

హనుమకొండ జిల్లాలో వర్షాభావ పరిస్థితులను పరిశీలించి, నిబంధనల ప్రకారం కరువు ప్రభావిత జిల్లాగా ప్రకటించాలి.వర్షాభావంతో నష్టపోయిన రైతులకు తక్షణమే పంట నష్టపరిహారం అందించాలి.అర్హులైన రైతుల పంట రుణాలను మాఫీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.పంట నష్టంపై క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, అర్హులైన రైతులకు పంటల బీమా పరిహారం అందేలా చూడాలి.సాగునీటి కొరత ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ నీటి వనరుల ద్వారా పంటలను కాపాడేందుకు చర్యలు చేపట్టాలి.రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాల వసూళ్ల విషయంలో ఉపశమనం కల్పించేందుకు బ్యాంకులు, సంబంధిత ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేయాలి.రైతులపై అప్పుల భారం తగ్గించేందుకు ప్రత్యేక సహాయక చర్యలు చేపట్టాలి.జిల్లాలో రైతుల దయనీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, పంట నష్టపరిహారం అందించడంతోపాటు రైతులను ఆదుకునేలా రుణమాఫీకి చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారుడు సుధాకర్, ఉపాధ్యక్షులు రామారావు, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మండల అధ్యక్షులు తిరుపతి, ప్రధాన కార్యదర్శి మాధవరావుతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ముదిరాజులను బీసీ-ఏలో చేర్చకూడదు: హనుమకొండ జంగమ సమాజం

- బీసీ-ఏలోని కులాలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉంది -- కోకిలవాయి మఠం సురేష్‌బాబు

ముదిరాజు కులాన్ని బీసీ-ఏ జాబితాలో చేర్చే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం పునఃపరిశీలించాలని హనుమకొండ జిల్లా జంగమ సమాజం వర్కింగ్ ప్రెసిడెంట్ కోకిలవాయి మఠం సురేష్‌బాబు కోరారు.ఇప్పటికే బీసీ-ఏ జాబితాలో ఉన్న అత్యంత వెనుకబడిన కులాలకు ఈ నిర్ణయం వల్ల విద్య, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాల్లో అవకాశాలు తగ్గే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణలో బీసీ-ఏ జాబితాలోని 9వ సీరియల్ నంబరులో ఉన్న జంగమ కులానికి చెందిన కుటుంబాల్లో సుమారు 95 శాతం మంది అర్చకులుగా, పురోహితులుగా, చిరు వ్యాపారులుగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు.ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన తమ కులానికి చెందిన పిల్లల భవిష్యత్తుకు నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ముదిరాజు కులాన్ని బీసీ-ఏలో చేర్చడం వల్ల ఇప్పటికే ఆ జాబితాలో ఉన్న ఇతర కులాల విద్యా, ఉపాధి, సామాజిక అవకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉందని సురేష్‌బాబు పేర్కొన్నారు.గతంలో ఇలాంటి అంశాలపై



న్యాయస్థానాల్లో వివాదాలు తలెత్తిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునే ముందు చట్టపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా జంగమ సమాజం అధ్యక్షుడు గురుమూర్తి గురుదత్తు మాట్లాడుతూ, ముదిరాజు కులాన్ని బీసీ-ఏలో చేర్చే ప్రతిపాదనపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. ఇప్పటికే బీసీ-ఏలో ఉన్న కులాల హక్కులు, ప్రయోజనాలకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ప్రభుత్వం ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోకపోతే తెలంగాణ రాష్ట్రంలోని బీసీ-ఏ కుల సంఘాలన్నింటినీ ఐక్యం చేసి, తమ హక్కుల పరిరక్షణ కోసం సమష్టిగా పోరాటం చేస్తామని జంగమ సమాజం నాయకులు హెచ్చరించారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి,

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లు, ఎన్నికల విభాగం అధికారులతో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎ.ఈ.ఆర్.ఓ.లు తమ పరిధిలోని బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లతో సమన్వయం చేసుకుంటూ ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసే విధంగా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా కొనసాగేందుకు సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ ప్రామాణికంగా 18 సంవత్సరాలు నిండిన, అర్హత గల ప్రతి ఒక్క ఓటరు వివరాలు



జాబితాలో తప్పనిసరిగా ఉండాలని, అనర్హుల వివరాలు ఖచ్చితంగా ఉండకూడదని తెలిపారు.
జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను




ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎ.ఈ.ఆర్.ఓ.లు, సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారుల సమన్వయంతో ప్రక్రియను వేగవంతం చేయడం జరుగుతుందని, నిర్ణీత గడువులోగా అధికారుల సమన్వయంతో పూర్తి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉపపాలన అధికారి చంద్రకళ, తహసిల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ పేరును వాడుకోవడం సిగ్గుచేటు!

- మేడి పాపయ్య ఆధ్వర్యంలోని టీ ఎమ్మార్పీఎస్‌కు అసలు ఎమ్మార్పీఎస్‌తో సంబంధం లేదు

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ స్థాపించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్)కు, మేడి పాపయ్య ఆధ్వర్యంలోని టీ ఎమ్మార్పీఎస్‌కు ఎలాంటి సంబంధం లేదని హుజూర్‌నగర్ పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద నాగరాజు మాదిగ స్పష్టం చేశారు. గుర్తింపు కోసం ఎమ్మార్పీఎస్ పేరును ఉపయోగించుకోవడం సిగ్గుచేటని పేర్కొంటూ, ఈ వ్యవహారాన్ని హుజూర్‌నగర్ పట్టణ ఎమ్మార్పీఎస్ కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు.1994లో మందకృష్ణ మాదిగ, ప్రభాకర్ మాదిగ, కృపాకర్ మాదిగ కలిసి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్)ను ఏర్పాటు చేశారని నాగరాజు మాదిగ గుర్తుచేశారు. ఎస్సీ కులాల వర్గీకరణలో భాగంగా ఏ, బీ, సీ, డీ వర్గీకరణ సాధనే ప్రధాన లక్ష్యంగా ఈ ఉద్యమం ప్రారంభమైందన్నారు. మాదిగల హక్కుల సాధన కోసం ఎమ్మార్పీఎస్ అనేక పోరాటాలు నిర్వహించిందని పేర్కొన్నారు.1996లో రిజర్వేషన్ల ఉద్యమాన్ని గ్రామగ్రామానికీ తీసుకెళ్లే లక్ష్యంతో మందకృష్ణ మాదిగ, చంద్రబాబు నాయుడు స్వగ్రామమైన నారావారిపల్లె నుంచి హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ వద్ద ఉన్న బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వరకు పాదయాత్ర చేపట్టారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర డిమాండ్‌కు కూడా ఎమ్మార్పీఎస్ మద్దతు ప్రకటించిందని గుర్తుచేశారు.
2014 జనవరి 5న సామాజిక తెలంగాణ లక్ష్యంగా మందకృష్ణ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పీ)ని స్థాపించారని పేర్కొన్నారు. ఇంతటి



చారిత్రక నేపథ్యం, ఉద్యమ వారసత్వం కలిగిన ఎమ్మార్పీఎస్ పేరును ఇతరులు ఉపయోగించుకోవడం సమంజసం కాదని అన్నారు.మాదిగల హక్కుల కోసం దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ పేరుతో ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నాలను సహించబోమని మంద నాగరాజు మాదిగ హెచ్చరించారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలోని ఎమ్మార్పీఎస్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. టీ ఎమ్మార్పీఎస్ వ్యవహారశైలిని హుజూర్‌నగర్ పట్టణ ఎమ్మార్పీఎస్ కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను





## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి బస్తీకి చెందిన మొహమ్మద్ గౌస్ పట్టణంలోని కూరగాయల మార్కెట్, బెల్లంపల్లి బస్తీ ప్రాంతాలలో రహదారి, మురుగు కాలువల ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులో నా కాఫ్ ఒప్పందం రద్దు చేయాలని, సంక్షేమ గురుకులాలు, వసతి గృహాలలో సంక్షోభాన్ని పరిష్కరించాలని కోరారు. దండేపల్లి మండలం మోకాసిగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్ జి టి బి.దేవకి తనకు ఇన్ సర్వీస్ బి.ఈడి. చేసేందుకు అనుమతించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం ముదిగుంట గ్రామంలోని ఎస్.సి. కాలనీవాసులు తమ కాలనీకి సమీపంలో అక్రమంగా నిర్వహిస్తున్న మట్టి ఇటుక బట్టి వలన కలుగుతున్న వాయు కాలుష్యం, ప్రజారోగ్యం, పర్యావరణ నష్టాలపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన చెట్టి శ్రీనివాస్ తనకు గురిజాల శివారులో గల భూమిలోకి కొందరు పి ఓ టి చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా ఆక్రమించుకొని పట్టా పొందారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి హాజీపూర్ మండలం గుడిపేటకు చెందిన సల్లూరి దుర్గయ్య గ్రామ శివారులో గల బీడు భూములను వ్యవసాయ భూములుగా చూపించి రైతుబంధు తీసుకుంటున్న విషయంపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.
ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 66 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంతకుముందు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహర్షి వాల్మీకి జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, బి.సి. సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా యువజన క్రీడల అధికారి హనుమంత రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, హౌసింగ్ కార్పొరేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బన్సీలాల్, అధికారులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రచించిన రామాయణం ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందని, వివిధ భాషలలోకి అనువదించబడిన ఈ మహాకావ్యం ఎంతోమందికి సుపరిచితమని తెలిపారు. రామాయణంలోని గొప్ప సందేశాలు, విలువలు, ఆదర్శాలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఆచరించాలని సూచించారు. మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించుకోవడం సంతోషకరమని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా మహనీయుల గొప్పతనం, వారి జీవిత విశేషాలు భవిష్యత్ తరాలకు తెలుస్తాయని తెలిపారు. మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆదర్శాలను అనుసరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది,

# అర్హులైన ప్రతి విద్యార్థి ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

## : పసుపులేటి వీరబాబు

మణుగూరు శాఖా గ్రంథాలయంలో ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ఓటు నమోదు ప్రాధాన్యతను వివరించి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో కీలకమని, అర్హులైన విద్యార్థులు ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని అన్నారు. ముఖ్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హత కలిగిన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవడం ద్వారా తమ అభిప్రాయాన్ని ఎన్నికల ప్రక్రియలో వ్యక్తం చేసే అవకాశం ఉంటుందని వివరించారు.ఓటు నమోదు ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన కల్పించడం, అర్హులైన వారు నమోదు



గడువులోగా దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఓటు హక్కుపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు ఇతరులకు కూడా ఈ విషయాన్ని తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది డి. రుక్మిణి జ్యోతి, సాయి భార్గవ్, పావని, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.








## చేతిలో చిల్లిగవ్వ లేకుండా ఐదు రోజులు గడిపితే జీవితమేంటో తెలుస్తుంది..



ప్రముఖ బాలీవుడ్ నటుడు మనోజ్ బాజ్‌పాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తన గతం, చిన్ననాటి కష్టాల గురించి పదే పదే మాట్లాడటంతో విసుగొచ్చిందని, ఆఖరికి తన బాల్యాన్ని తానే అసహ్యించుకుంటున్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ముంబయిలో జరిగిన 'ఇండియన్ ఫిల్మ్ ప్రాజెక్ట్ ఫెస్టివల్'లో పాల్గొన్న మనోజ్.. తన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.సినిమాల ప్రమోషన్ల కోసం ఇప్పుడు చాలామంది పాడ్‌కాస్ట్‌లను ఎంచుకుంటున్నారు. అయితే తాను ఇకపై వాటిలో పాల్గొనని మనోజ్ స్పష్టం చేశారు. "నా చిన్ననాటి విషయాలు చెప్పి చెప్పి విసిగిపోయాను. ఒకానొక దశలో నా బాల్యాన్ని నేనే అసహ్యించుకోవడం మొదలుపెట్టాను. నేనెందుకు పల్లెటూరిలో పుట్టాను? అనిపిస్తుంది. నా ప్రయాణాన్ని అందరూ స్ఫూర్తిదాయకం అంటున్నారు. కానీ అది నరకంతో సమానం. నేనేమీ ఎవరికీ జ్ఞానబోధ చేయట్లేదు. నేను కూడా దిల్లీలో పుట్టి ఉంటే బాగుండేది. అప్పుడు ముంబయికి చేరుకోవడం కాస్త సులువయ్యేది. కానీ, ఊర్లో పుట్టడం వల్ల ఎన్నో బస్సులు మారుతూ ముంబయికి చేరుకోవాల్సి వచ్చేది. చేతిలో చిల్లిగవ్వ లేకుండా ఐదు రోజులు గడిపితే జీవితమేంటో తెలుస్తుంది" అని మనోజ్ తన గతాన్ని గుర్తుచేసుకున్నారు.

మనోజ్ బాజ్‌పాయ్ ప్రధాన పాత్రలో, రితేష్ షా తెరకెక్కించిన చిత్రం 'గజబ్ రాత్' . ఇటీవల విడుదలైన ఈ సినిమా వివాదంపై కూడా ఆయన ఘాటుగా స్పందించారు. ఈ చిత్రానికి మొదట 'ఘూస్ ఖోర్ పండత్' అని పేరు పెట్టారు. అయితే దీనిపై అభ్యంతరాలు రావడం, ట్రోలర్లు ఏకంగా మనోజ్ కుటుంబ సభ్యుల ఫొటోలు పెట్టి అసభ్యకరంగా కామెంట్లు చేయడంపై ఆయన మండిపడ్డారు. "నేను నటుడిని కాబట్టి నన్ను ఎంతైనా విమర్శించండి. దాన్ని భరించే ధైర్యం నాకుంది. కానీ నా వాళ్లను లక్ష్యంగా చేసుకుంటే మాత్రం సహించను. నా కుటుంబాన్ని కాపాడుకోవాల్సిన పరిస్థితి వస్తే నేను ఎవరితోనైనా పోరాడుతాను" అని హెచ్చరించారు. వివాదం ముదరడంతో మేకర్స్ ఈ సినిమా పేరును 'గజబ్ రాత్'గా మార్చారు. ఈ చిత్రంలో నుస్రత్ భరుచ్చా, సాకిబ్ సలీమ్, అక్షయ్ ఒబెరాయ్, దివ్య దత్తా, కీకు శారదా, శ్రద్ధా దాస్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ క్రైమ్ థ్రిల్లర్ చిత్రం ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.

## 12 ఏళ్ల తర్వాత తమిళ సినిమా.. చాలా సంతోషంగా ఉంది: నజ్రియా నజీమ్



మలయాళ నటి నజ్రియా నజీమ్ 12 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత తమిళ చిత్ర పరిశ్రమలోకి రీఎంట్రీ ఇస్తున్నారు. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న 'సీన్' సినిమాతో ఆమె మళ్లీ తమిళ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. మలయాళ హిట్ డైరెక్టర్ జీతూ మాధవన్ ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కిస్తున్నారు. తాజాగా దుబాయ్‌లోని ఓ మాల్‌లో జరిగిన ఈ సినిమా ప్రమోషనల్ ఈవెంట్‌లో నజ్రియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "12 ఏళ్ల తర్వాత నేను మళ్లీ తమిళ సినిమాలో నటిస్తున్నాను. నాపై నమ్మకం ఉంచి ఇంత మంచి పాత్ర ఇచ్చినందుకు జీతూ మాధవన్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు. నా కెరీర్‌లోనే ఇదొక అద్భుతమైన ప్రయాణం" అని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేదికపై సూర్యపై నజ్రియా ప్రశంసలు కురిపించారు. "మేము చిన్నప్పటినుంచి సూర్య సర్ సినిమాలు చూస్తూ పెరిగాం. సినిమాలను ఇంత సీరియస్‌గా తీసుకుని, మంచి కథలను ఎంచుకోవడానికి ఆయనే మాకు స్ఫూర్తి. సెట్‌లో ఆయనతో కలిసి పనిచేయడం చాలా సరదాగా సాగింది. సూర్య ఎంతో అద్భుతమైన వ్యక్తి" అని ఆమె కొనియాడారు. ఇక, సూర్య, జీతూ మాధవన్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రంలో యువ నటుడు నస్లెన్ కీలక పాత్ర పోషిస్తుండగా.. సుషిన్ శ్యామ్ సంగీతం అందిస్తున్నారు. 2డీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై జ్యోతిక, సూర్య స్వయంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. దీపావళి కానుకగా నవంబర్ 6న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది

## డిసెంబరులో పాకెట్ నావెల్



విభిన్నమైన కథల్ని ఎంచుకుంటూ ప్రేక్షకుల్ని అలరించే ప్రయత్నం చేస్తున్నారు కథానాయిక మాళవిక మోహనన్. ఇప్పటికే ఈ ఏడాది 'రాజాసాబ్', 'సర్దార్ 2' లాంటి చిత్రాలతో తెరపై మెరిసిన ఈమె.. ఇప్పుడు ముచ్చటగా మూడో చిత్రంతో ఆకట్టుకోవడానికి సన్నద్ధమవుతున్నారు. మాళవిక, విలక్షణ నటుడు విజయ్ సేతుపతి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'పాకెట్ నావెల్'. త్యాగరాజన్ కుమార రాజా దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా చిత్రీకరణను పూర్తి చేసుకున్నట్లు చిత్రబృందం వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దీన్ని డిసెంబరులో తెరపైకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. త్వరలోనే ఈ సినిమాకి సంబంధించిన కథాంశంతో పాటు విడుదల తేదీపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయని తమిళ చిత్ర వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఈ చిత్రంలో రాజ్ బి.శెట్టి కీలక పాత్రలో

## అసిన్ కుమార్తెకు ఏడేళ్లకే 12 భాషలు!



ఒకప్పుడు దక్షిణాదితో పాటు బాలీవుడ్‌లోనూ ఓ వెలుగు వెలిగారు అసిన్ . మైక్రోమ్యాక్స్ సహ వ్యవస్థాపకుడు రాహుల్ శర్మను వివాహం చేసుకున్న తరువాత సినిమాలకు దూరమయ్యారు. అప్పటి నుంచి ఆమె పూర్తిగా కుటుంబ జీవితానికే అంకితమయ్యారు. వారికి అరిన్ అనే ఏడేళ్ల కుమార్తె ఉంది. ఓ ఇంటర్వ్యూలో రాహుల్ శర్మ అసిన్‌తో పాటు తమ కుమార్తె గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "అసిన్‌ను వివాహం చేసుకోవడమనేది నా జీవితంలో జరిగిన ఓ అద్భుత విషయం.నా కలలు, లక్ష్యాలను బాగా అర్థం చేసుకోవడంతో పాటు, నన్ను గట్టిగా విశ్వసిస్తుంది. ఆమె లాంటి వ్యక్తులు పక్కన ఉంటే, మన జీవితం చాలా సాఫీగా ఉంటుంది. జీవిత భాగస్వామి అంటే మనల్ని వెన్ను తట్టి ప్రోత్సహించాలి తప్ప, వెనక్కి లాగకూడదు. ఆమె నాకు అందిస్తున్న సహకారాన్ని మాటల్లో చెప్పలేను" అని ప్రశంసలు కురిపించారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at sunday web serives , H.NO 1-17 18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com